నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
ఆదివారం | 06 అక్టోబర్ 2024 | www.navatelangana.com

త్రాగు నీటిని వృథా చేయకుండా చూడాలి




నవతెలంగాణ-నంగునూరు

త్రాగు నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని మిషన్ భగీరథ డిప్యూటీ ఈఈ సుమలత పేర్కొన్నారు. నంగునూరు మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ సమావేశం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలు కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చేతి పంపుల వినియోగంపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలు తాగు నీటిని పొదుపుగా వాడుకునేలా చూడాలని సూచించారు. సింగిల్ ఫేజ్ మోటార్లు కాలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, ఏఈ నర్సింగరావు, శిక్షకుడు శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు

కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-మిరుదొడ్డి

అక్బర్పేట్ భూంపల్లి మండల పరిధిలో కేవీపీఎస్ జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కేవీపీఎస్ అక్బర్పేట్ భూంపల్లి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా అభి, ఉపాధ్యక్షులగా కిష్టయ్య, సహాయ కార్యదర్శిగా దీపక్ ప్రధాన కార్యదర్శిగా అశోక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్పేట్-భూంపల్లి సీఐటీయూ మండల కన్వీనర్ లింగంపేట ఎల్లం అలాగే రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు కుమ్మరి శీను అక్బర్పేట్ సీఐటీయూ అధ్యక్షుడు ధర్మారం శేఖర్ రాజు భూంపల్లి సీఐటీయూ అధ్యక్షులు కుమ్మరి ఎల్లం, ఉపాధ్యక్షులు ఇర్మని ఇంద్రం, కార్యదర్శి వర్గ సభ్యులు బక్కి స్వామి, అక్బర్పేట్-భూంపల్లి సీఐటీయూ గౌరవాధ్యక్షుడు కూతురు స్వామి అక్బర్పేట్ భూంపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ ఉస్కె కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు..

కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులందరికీ బోనస్ ఇవ్వాలి

- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సంద బోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లాలో ఉన్న పరిశ్రమలన్నింటిలో పనిచేస్తున్న కాంట్రాక్టు, పర్మినెంట్, క్యాజువల్ కార్మికులం దరికీ బోనస్ ఇవ్వాలని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్య క్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. 1965 బోనస్ చట్టం ప్రకారం పరిశ్రమ లాభ నష్టాలతో సంబంధం లేకుండా కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని అన్నారు. కనీస బోనస్ రూ.7వేలు, లేదా 8.33 శాతం లాభాల్లో ఉన్న 20 శాతం వరకు బోనస్ ఇవ్వాలని చట్టం తెలుపుతుందని అన్నారు. వార్షిక ఏడాది 30 రోజుల్లో పని చేసిన బోనస్ ఇవ్వాలని చట్టం తెలుపుతుం దని కానీ కొన్ని పరిశ్రమల యజ మానియాలు చట్టాన్ని ఉల్లంగి స్తూ కార్మికులకు బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. బోనస్ ఇవ్వని పరిశ్రమల న్నింటిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ బోనస్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు బోనస్ ఇవ్వని పరిశ్రమలపై ప్రత్యక్ష కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

డివైడర్‌కు ఢీకొని యువకుడు మృతి

- మరో ఇద్దరి తీవ్ర గాయాలు
- మృతుడు సీఐటీయూ నాయకుడి కుమారుడు




నవతెలంగాణ-జోగిపేట

దసరా పండగ కోసం కొత్త బట్టలు కొనుక్కుని.. తిరిగి ఇంటికి వస్తుండగా బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ ఘటన అందోల్ పెట్రోల్ పంపు వద్ద శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జోగిపేట పట్టణానికి చెందిన తెనుగు వంశీ, బరుడి లక్ష్మినారాయణ, పులుగం వర్శిత్ అనే ముగ్గురు స్నేహితులు దసరా పండగ కోసం కొత్త బట్టటు కొనుక్కోవడానికి హైదరాబాద్ వెళ్లారు. షాపింగ్ ముగించుకుని తిరిగి జోగిపేటకు బయల్దేరారు. ఈ క్రమంలో అందోల్ పెట్రోల్ పంపు వద్ద వారి బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వారిని వెంటనే జోగిపేట ప్రభుత్వాసత్రికి తరలించి ప్రథమ చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తెనుగు వంశీ పరిస్థితి విషమంగా ఉండడంతో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. కాగా సీఐటీయూ నాయకుడు శివకుమార్ పెద్ద కొడుకు తెనుగు వంశీ హైదరాబాద్‌లో చదువుకుంటుండగా.. పండగ సెలవుల కోసం ఇంటికి వచ్చాడు. ఈ నేపథ్యంలో ఇలా జరగడంతో వారి కుటుంబం శోకసముద్రంలో మునిగింది.

సీఐటీయూ సంతాపం..

సీఐటీయూ నాయకుడు శివకుమార్ పెద్ద కుమారుడు మృతి చెందడం పట్ల సీఐటీయూ నాయకులు జీ. సాయిలు, అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ తదితరులు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

కంపెనీలకు... పీసీబీ జీ హుజూర్





- నియంత్రణలేని నీటి, వాయు కాలుష్యం
- తూతూ మంత్రంగా పీసీబీ తనిఖీలు
- కాలుష్యంపై కంపెనీలకు అనుకూలంగా నివేదికలు
- మంత్రి ఆదేశాలు సైతం భేఖాతర్
- సీఎస్‌కు లేఖ ద్వారా మంత్రి కొండా సురేఖ పిర్యాదు
- తీరు మారకపోతే సభా హక్కుల తీర్మానం తప్పదంటూ హెచ్చరిక

> "రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పీసీబీ పనితీరు తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. తీరు మారకపోతే పీసీబీని రద్దు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాల్సి వస్తుంది" పీసీబీ పనితీరు పట్ల రాష్ట్ర హైకోర్టు వ్యాఖ్య. "రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నీటి, వాయు కాలుష్య నియంత్రణకు పదే పదే ఆదేశాలిచ్చినా అధికారులు తన మాట వినట్లేదు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శిగా ఉన్న మీ మాటనైనా వింటారా..? జోక్యం చేసుకుని చర్యలు తీసుకోండి. లేదంటే అసెంబ్లీలో సభాహక్కుల తీర్మానం పెట్టాల్సి వస్తది" పీసీబీ నిర్లక్ష్యంపై రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పీసీబీ చైర్మన్, సీఎస్ శాంతకుమారికి 70 పేజీల లేఖ ద్వారా పిర్యాదు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేయకుండానే వదలడంతో ఉమ్మడి మెదక్ జిల్లాలో పర్యావరణం దెబ్బతింటోంది. ముఖ్యంగా జల, వాయు, శబ్ధ కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుంది. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి అనేక చట్టాలున్నప్పటికీ వాటిని అమలు చేసే విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కాస్త పరిశ్రమల అధిపతుల చేతుల్లో 'రిమోట్ కంట్రోల్'గా మారిందనే విమర్శలున్నాయి. పీసీబీ పనితీరును రాష్ట్ర హైకోర్టు తీవ్రంగా తప్పు పట్టిన నెలలోపే రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఏకంగా పీసీబీ చైర్మన్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారికి 70 పేజీలతో కూడిన లేఖ ద్వారా పిర్యాదు చేశారంటే పీసీబీ కంపెనీలకు జీ హుజూర్ అంటున్న తీరేమిటో అర్థం కానిది కాదు. సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలో పర్యావరణాన్ని పాడు చేస్తూ జీవరాసులే కాదు మనుషుల ఆరోగ్యాల్ని బలి తీసుకుంటున్న కంపెనీలను కట్టడి చేయడంలో పీసీబీ తీవ్ర వైఫల్యం కనిపిస్తుంది.

చట్టాల ఉల్లంఘన

పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన చట్టాలను అమలు చేసేందుకు పీసీబీకి ఎన్నో అధికారులున్నాయి. జల, వాయు, శబ్ధ కాలుష్య నియంత్రణ, నివారణ, బయో మెడికల్ వేస్టేజ్, నిర్మాణ, కూల్చివేతల, హానికర, ఇందన వ్యర్థాల నిర్వహణ, నిర్వీర్యం, ప్లాస్టిక్ బ్యాగుల నిషేదం, ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, నదీ జలాల కాలుష్య నియంత్రణకు మండలి చర్యలు తీసుకునే వీలుంది. తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి పీసీబీ చైర్మన్‌గా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ శాంతకుమారితో పాటు 15 మంది సభ్యులను నియమిస్తూ 2024 మార్చి 8న ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నీటి కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం 197లోని సెక్షన్ 4 ప్రకారం 7-7-2014, వాయు కాలుష్య నివారణ, నియంత్రణ చట్టం 1981లోని సెక్షన్ 5 ప్రకారం టీజీపీసీబీని ఏర్పాటు చేశారు. నీటి చట్ట, ఎయిర్ యాక్ట్, పర్యావరణ పరిరక్షణ చట్టం, ప్రమాదకర వ్యర్థ నియమాలు, బయో మెడికల్ వేస్ట్ నియమాలు, మున్సిపల్ సాలిడ్ వేస్ట్, ప్లాస్టిక్ తయారా, అమ్మకాలు, వినియోగ నియమాలు, ఇ-వేస్ట్ నివారణ నియమాలు 2011 వంటి నిబంధనలెన్నో ఉన్నాయి. వీటిని అమలు చేసే విషయంలో పీసీబీ అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు.

కాలుష్య కోరల్లో ఉమ్మడి మెదక్

సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట ప్రాంతాల్లో విస్తరించిన పరిశ్రమలు వెదజల్లే కాలుష్య విషయం ప్రాణ సంకటంగా మారింది. సంగారెడ్డి జిల్లాలో పటాన్‌చెరు, జిన్నారం మండలాలల్లోని ఖాజీపల్లి, కిష్టాపురం, గడ్డపోతారం, హత్నూర, సంగారెడ్డి, కొండాపూర్, సదాశివపేట, పుల్కల్, జహీరాబాద్, కోహీర్, మనోహరబాద్, తూప్రాన్, చేగుంట, చిన్నశంకరంపేట, గజ్వేల్, మర్కుక్, ముగులు వంటి ప్రాంతాల్లోని రసాయన పరిశ్రమల నుంచి నిత్యం జల, వాయు కాలుష్యం వెలువడుతుంది. సంగారెడ్డి జిల్లాలోని జిన్నారం మండలంలో 450 పరిశ్రమలుండగా వాటిల్లో 80 శాతం రసాయన పరిశ్రమలే ఉన్నాయి. కంపనీల వ్యర్థాల వల్ల 15 చెర్వులు, 25 కుంటలు పూర్తిగా కాలుష్య బారిన చిక్కుకున్నాయి. గడ్డపోతారం, కిష్టాపురలోని చెర్వుల్లోకి కాలుష్య వ్యర్థ జలాలు వచ్చి చేరడంతో నీరు పూర్తిగా కలుషితమైంది. కిష్టాపురంకు చెందిన బశెట్టి సాయికి చెందిన 14 గేదెలు, మరో రైతుకు చెందిన 6 గేదెలు చెర్వులోని నీళ్ల తాగి మృత్యువాత పడ్డాయి. సంగారెడ్డిలోని మహబూబ్‌సాగర్, చిట్కూల్ చెర్వుల్లోని నీళ్ల కలుషితం కావడంతో లక్షలాది చేపలు మృత్యువాత పడ్డాయి. పటాన్‌చెరు ప్రాంతంలోని చెర్వులు, కుంటలన్నీ కాలుష్య వర్థాలు చేరడంతో మత్స్య సంపద పూర్తిగా దెబ్బతిన్నడంతో వేలాది మంది మత్స్యకారులకు ఉపాధి లేకుండా పోయింది. పాడి పరిశ్రమకు సంబంధించి గేదెల పెంపకం తగ్గుతోంది. బాతులు, పక్షలు, గొర్రెలు, మేకలు ఇతర జీవరాసులు తాగేందుకు నీళ్లలేక కలుషిత నీరు తాగి చనిపోవడం, అనారోగ్యం పాలవ్వడం జరుగుతోంది. రాత్రి, పగటి పూట రసాయలన పరిశ్రమలు వదిలే వాయువులు ఘాటైన వాస వెదజల్లడంతో స్థానిక ప్రజలు గాలి పీల్చుకోలేకపోతున్నారు. శ్వాసకోశ, చర్మ వ్యాధులే కాకుండా క్యాన్సర్ బారిన పడుతున్నట్లు వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే మంజీరా జీవనది కాస్త కాలుష్య నదిగా మారింది. స్వచ్ఛమైన రక్షిత జలాల్ని సైతం పటాన్‌చెరు ప్రాంత పరిశ్రమలు పాడు చేస్తున్నారు. జహీరాబాద్ ప్రాంతంలో ఇప్పటికే కాలుష్య పరిశ్రమలుండగా కొత్తగా ఫార్మా సిటి పెట్టేందుకు సర్కార్ సిద్ధపడింది. దీంతో సింగూరు దిగువ, ఎగువ నుంచి కాలుష్య వర్థ జలాలతో మరింత విషపూరితం కానున్నాయని పర్యావరణ వేత్తలు చెబుతున్నారు.

మంత్రి కొండా సురేఖ 70 పేజీల లేఖ

ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రిగా రాష్ట్ర అటవి, పర్యావరణ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖ ఇటీవల 70 పేజీలతో కూడిన లేఖ ద్వారా పీసీబీపై సీఎస్‌కు పిర్యాదు చేశారు. మంత్రి రాసిన లేఖలో సంగారెడ్డి జిల్లా పీసీబీ అధికారుల తీరుపైన కూడా పేర్కొన్నారు. సంగారెడ్డి సమీపంలోని డిస్టలరీ కారణంగా కాలుష్యమైన చెర్వు నీరు తాగి 50 గొర్రెలు మనిపోతే పీసీబీ అధజకారుతు తూతూ మంత్రంగా నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. చిట్కూల్, మహబూబ్‌సాగర్ చెర్వులో లక్షలాది చేపలు చనిపోయాయి. చెర్వున ఈరు కాలుష్యం కావడానికి కంపెనీల వ్యర్థాలే కారణమని తెల్సికూడా పీసీబీ అధికారులు మాత్రం కంపెనీలు కారణం కాదన్నట్లుగా నివేదిక ఇవ్వడం ఏమిటని మంత్రి ప్రశ్నించారు. తెల్లాపూర్ ధూళీ కంపెనీ ఇతర కంపెనీలు వెదజల్లే కాలుష్యం పట్ల నిర్లక్షంగా వ్యవహారిస్తున్న పీసీబీ అధికారులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయి కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, గనులు, మున్సిపల్ అధికారులతో టాస్క్ ఫోర్స్ కమిటీలు వేయాలని పేర్కొన్నారు. పీసీబీ తీరు వల్ల అసెంబ్లీలో ఇబ్బందులెదరయ్యాని, మార్పు రాకపోతే అసెంబ్లీలో సభా హక్కుల తీర్మానం పెట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించడం విశేషం.

చివరి గింజ వరకూ కొనుగోలు చేయాలి

- అధికారులకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆదేశాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేయా లని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ సంబంధిత అధికారులకు సూచించారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పా టుపై శనివారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రెవె న్యూ శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ, పోలీస్ శాఖ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన వ్యూహాలను సవివరంగా చర్చించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతీ గింజను నిష్కంటకంగా కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కలెక్టరేట్ అధికారులకు స్పష్టం చేశారు. సన్నధాన్యం, దొడ్డు ధాన్యానికి విడివిడిగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్లో సూపర్ ఫైన్ రకానికి క్వింటాలుకు రూ.2320, కామన్ వెరైటీకి రూ.2300 ధరను నిర్ధారించిందన్నారు. అదనంగా సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్టు చెప్పారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి, రైతులకు ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గన్నీ బ్యాగులు, రవాణా వాహ నాలు సమయానికి అందుబాటులో ఉంచాలని సూచిం చారు. కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు చేరేవరకు అధికారులు పూర్తిగా బాధ్యత వహించాల్సిన అవసరం ఉంద న్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఇతర రాష్ట్రాల నుండి సన్న రకం ధాన్యం రవాణా కాకుండా చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. కొనుగోలు చేసిన ధాన్యం కోసం రైతులకు 48 గంటల్లోగా డబ్బులు వారి బ్యాంక్ ఖాతాల్లో జమ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో రెవిన్యూ, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, పోలీసులు, సహకార శాఖ, ఐకెపి, రవాణా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచిం చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు తలెత్తితే వాటిని తక్ష ణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవె న్యూ అదనపు కలెక్టర్ మాధురి, ట్రెయినీ కలెక్టర్ మనోజ్ , పీడీ డీఆర్‌డీఏ జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్ర సాద్, డిఎం సివిల్ సప్లై కొండలరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మరికొద్ది గంటల్లో కుమారుని పెళ్లి, అంతలోనే తండ్రి అనంతలోకాలకు

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్/తొగుట

మరికొద్ది గంటల్లో కుమారుని పెళ్లి ఇంతలోనే రోడ్డు ప్రమాదం రూపంలో తండ్రి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మంతూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసీం. విఆర్ఏగా విధులు నిర్వహించేవాడు. ఖాసీం చిన్న కుమారుడు నిజాముద్దీన్ పెళ్లి శనివారం ఉండగా, పెళ్లి పనుల నిమిత్తం గజ్వేల్‌కు వెళ్లి, మరో కుమారుడు వసియోద్దీన్, భార్య సాహెరాతో కలిసి గజ్వెల్ నుంచి కారులో తిరిగి వస్తున్నారు. తొగుట మండలం వెంకట్రావుపేట శివారులో శనివారం తెల్లవారుజామున కారు అదుపు తప్పి చెట్టుకు ఢీకొట్టడంతో ఖాసీం అక్కడికక్కడే మృతిచెందగా, అతని భార్య సాహెరా, కుమారుడు వసింకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తొగుట ఎస్ఐ రవికాంతరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్రామంలో తీవ్ర విషాదం, పలువురి సంతాపం

పెళ్లి బాజా మోగాల్సిన ఇంట్లో చావు మేళం మ్రోగడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆయన అకాల మరణం పట్ల దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డా. వంటేరు యాదవ రెడ్డిలు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. కొన్ని గంటల్లో కుమారుని పెళ్లి సంతోషంలో ఉండాల్సిన తండ్రి రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబలించడం బాధాకరమన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొర్రె వెంకట్రాంరెడ్డి, తొగుట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు పర్వేజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సంతోష్, నాయకులు పాల రవీందర్ గౌడ్, నర్సింలు, నరేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.


రెండు బైక్‌లు ఢీ.. వ్యక్తి మృతి


(ఫైల్)

నవతెలంగాణ-గుమ్మడిదల

రెండు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండల పరిధిలోని అన్నారం పరిసర ప్రాంతంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జిన్నారం గ్రామానికి చెందిన కొరబోయిన దుర్గయ్య(56) ఉదయం 4:30 సమయంలో తన టీవీఎస్ ఎక్సల్ బైక్‌పై ఉద్యోగానికి వెళ్తున్నాడు. అదే సమయంలో జంగంపేటకు చెందిన డప్పు సాయికుమార్ అనే యువకుడు కూడా ఉద్యోగ రీత్యా తన యూనికాన్ బైక్‌పై వస్తున్నాడు. ఈ క్రమంలో అన్నారం పరిస ర ప్రాంతంలో ఆ రెండు బైక్‌లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారు డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

గాయత్రి దేవిగా ముమాదేవి



నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ఉమాదేవి ఆలయంలో అమ్మవారు శనివారం గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో భక్తులు భక్తిశ్రద్ధలతో భజన కీర్తనలు ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఉమ్మడి జిల్లాల క్రికెట్ సెలక్షన్ల పూర్తి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్‌జీఎఫ్ ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14 విభాగంలో క్రికెట్ క్రీడాకారుల ఎంపికలు పూర్తయినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ సౌందర్య తెలిపారు. ఆమె శనివారం మాట్లాడుతూ శుక్రవారం సిద్దిపేటలోని ప్రొఫెసర్ జయశంకర్ క్రికెట్ స్టేడియంలో ఎంపిక నిర్వహించామని, సాయంత్రం వరకు సెలక్షన్లు జరిగాయని తెలిపారు. వందమంది వరకు క్రీడాకారులు పాల్గొన్నారని, సెలక్షన్స్‌లో సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు బిక్షపతి, ఉప్పలయ్య, హరి కిషన్, విజయ్, రాజులు పాల్గొన్నారని తెలిపారు. ఇందులో సెలెక్ట్ అయిన 15 మంది క్రీడాకారులు జోగులాంబ గద్వాల జిల్లాలో ఈనెల 14 నుంచి 17 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. సెలెక్ట్ అయిన వారందరూ మంచిగా ఆడి జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు.

గీతం పూర్వ విద్యార్థికి 20 గిన్నిస్ ప్రపంచ రికార్డులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ బీటెక్ పూర్వ విద్యార్థిని (2016-20) శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లి కవిత జోహ్రి శ్రీవాస్తవ, తండ్రి అనిల్ శ్రీవాస్తవలు మరో మూడు (18, 19, 20వ) గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించి చరిత్ర సృష్టించారు. 3,400 ఒరిగామి నెమళ్ళు, 4,400 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మలను ఒకేచోట ఉంచిన ఈ కుటుంబం అతి పెద్ద ప్రదర్శనగా రికార్డు నెలకొల్పినట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంతకు మునుపు, శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పువ్వులు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్ లు, సిట్రస్ పండ్లు, మాపుల్ ఆకులు, కుక్కలు, రాక్షస బల్లులు.. మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17 గిన్నిస్ ప్రపంచ రికార్డులను పొందింది. ఇవేకాక, 15 అసిస్ట్ వరల్డ్ రికార్డ్స్, పది యూనిక్ వరల్డ్ రికార్డులను శివాలి కుటుంబం కలిగి ఉందని వివరించారు. మొత్తం 20 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.సీతా రామయ్య, గణిత విభాగం అధ్యాపకుడు డాక్టర్ మల్లికార్జున్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు అభినందించారు.

సీఐఈలో సీఐటీయూ ఘనవిజయం

- కార్మికులకు ధన్యవాదాలు తెలిపిన సీఐటీయూ జిల్లా అధ్యక్షష్రులు బీరం మల్లేశం



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ బూచినెల్లి గ్రామ పరిధిలోని సీఐఈ ఆటోమోటివ్ పరిశ్రమలో శనివారం జరిగిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో సీఐటీయూ ఘన విజయం సాధించింది. పరిశ్రమలో మొత్తం 69 కార్మిక ఓట్లు ఉండగా.. సీఐటీయూకు 53, ప్రత్యర్థులకు 16 ఓట్లు వచ్చాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, పరిశ్రమ యూని యన్ అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ.. సీఐటీయూను ఆదరించిన ప్రతీ కార్మికుడికి ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, కార్మికుల హక్కులకు కట్టుబడి నిలబ డతామన్నారు. మంచి వేతన ఒప్పందం, మెరుగైన బోనస్, తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అంతమకుముందు కార్మికులు బాణాసంచా కాల్చి.. విజయో త్సవ సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జహీరాబాద్ క్లస్టర్ కన్వీనర్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.మహిపాల్, మహీంద్రా అండ్ మహీంద్రా ప్రధాన కార్యదర్శి రాజీరెడ్డి, సిఐఈ ప్రధాన కార్యదర్శి సందీప్ రెడ్డి, నాయకులు పాషా, బాలరాజ్, సంగమేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

'బతుకమ్మ' ఆడిన సంగారెడ్డి కలెక్టర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో పాత డీఆర్‌డీఏ కార్యాలయ ప్రాంగణంలో శనివారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా హాజరై బతుకమ్మను ఎత్తుకొని, ప్రత్యేక పూజలు చేసి, బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం మహిళా శక్తికి ఎంతగానో ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహిళల అభ్యున్నతికి, వారి ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతోం దన్నారు. అందులో భాగంగా గ్రామీణ మహిళలు ఆర్థికంగా ముందుకు రావాలని, ప్రభుత్వ పథకాల ఉపయోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. మహిళలు తమ సామర్థ్యా లను ఉపయోగించుకొని, స్వయం ఉపాధి కల్పించుకోవడానికి దిశానిర్దేశం చేయాలన్నారు. గ్రామాల్లోని మహిళా సంఘాలు మండల స్థాయిలో తమ స్వంత పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని, వీటికి ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తుందన్నారు. మహిళలకు ఆర్థిక స్వావలంబన చాలా ముఖ్యమన్నారు. బతుకమ్మ వంటి పండుగలు మహిళా శక్తిని ప్రదర్శించడానికి, సామాజిక ఐక్యతను మరింతగా పెంపొందించడానికి ఉపయోగపడతాయన్నారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబిస్తుందని, ఇది ఒక దశాబ్దకాలంగా ప్రత్యేక సంస్కృతిని కలిగిన పండుగగా నిలిచిందన్నారు. బతుకమ్మను గొప్ప ఉత్సవంగా నిర్వహించడం ద్వారా మహిళలు, కుటుంబాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటును అందించవచ్చన్నారు. మహిళలు బతుకమ్మ వంటి పండుగల ద్వారా తమ సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవడమే కాకుండా, ఆర్థికంగా బలపడటానికి తగిన అవకాశాలను ఉపయోగించుకోవాలని సూచించారు. మహిళల సామర్థ్యాన్ని ప్రదర్శించే ఈ పండుగలో పాల్గొనడం సంతోషంగా ఉన్నదన్నారు. ఈ వేడుకల్లో పీడీ డీఆర్‌డీఓ జ్యోతి, ఏపీఎంలు, జిల్లా మహిళా శక్తి సంఘ సభ్యులు, మహిళలు హాజరయ్యారు.

పంచాయతీ కార్యదర్శిపై డీఎల్‌పీఓ విచారణ



నవతెలంగాణ-జహీరాబాద్

విధి నిర్వహణలో గ్రామ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు డీఎల్‌పీఓ వసంత శనివారం విచారణ చేపట్టారు. జహీరాబాద్ మండలంలోని ఖాసీంపూర్ గ్రామంలో ప్రజా సమస్యలు, పారిశుధ్యం, నీటి సరఫరా చేయడంలో కార్యదర్శి నిర్లక్ష్యం చేస్తున్నాడని.. వెంటనే కార్యదర్శిని బదిలీ చేయాలని కోరుతూ గతనెల 23న ప్రజావాణిలో కలెక్టర్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దాంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కాశీంపూర్ గ్రామాన్ని డీఎల్‌పీఓ సందర్శించి.. ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అలాగే గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను ఉన్నత అధికారులకు సమర్పిస్తానని.. అలాగే గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విధులు సరిగా నిర్వహించాలని కార్యదర్శిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఇసోజీపేట గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-పుల్కల్



మండల పరిధిలోని ఇసోజీపేట గ్రామాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి శనివారం సందర్శించారు. ఇంటింటి సర్వేలో భాగంగా గ్రామంలోని పలు వార్డుల్లో తిరుగుతూ సమస్యల గురించి ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి అతి త్వరలోనే హెల్త్‌కార్డులను ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకు చేరే విధంగా చూస్తామన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా పుల్కల్ మండలంలోని ఇసోజీపేట గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పుల్కల్ మండల పలు శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం లాంటిదని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ అన్నారు. మండల కేంద్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు కోహిర్ ఎంపీటీసీ-2 హన్నాన్ జావిద్‌తో కలిసి సుమారు రూ.1లక్ష 50 వేల విలువైన చెక్కులను తన స్వగృహంలో శనివారం అందించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతున్నదన్నారు. కాగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్‌రెడ్డి, వైద్యమంత్రి దామోదర్ రాజనర్సింహ, ఇంచార్జ్ చంద్రశేఖర్, మాజీ చైర్మెన్ తన్వీర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు జలీల్ అహేమద్, నాయకులు యూసుఫ్ పటేల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



వీఆర్‌ఏల వారసులకు వారసత్వ నియామక ఉత్తర్వులివ్వాలి

నవతెలంగాణ-జోగిపేట

61 ఏండ్లు పూర్తి చేసుకున్న వీఆర్‌ఏల వారసులకు వారసత్వ నియామక ఉత్తర్వులు జారీ చేయాలని జోగిపేట ఆర్డీవో పాండుకు వీఆర్‌ఏల వారసులు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం జీవో నెంబర్ 81,85 జారీ చేసిందని, దానిని అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో 3797 మంది వారసులు ఉత్తర్వులు కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, దశరథ్, రవి, అనిల్ కుమార్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.



అందుబాటులో శెనగ, కుసుమ విత్తనాలు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం భవనంలో యాసంగి పంట కోసం శెనిగ, కుసుమ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ అధికారి డి.శ్రీనివాస్ రావు తెలిపారు. 25 కిలోల శెనిగ బ్యాగుకు రూ.2250 4 కేజీల కుసుమల బ్యాగుకు రూ.345 ధర ఉన్నట్టు తెలిపారు. అవసరం ఉన్న రైతులు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో అధికారులను సంప్రదించి కొనుగోలు చేసుకోవాలని సూచించారు.



పేదింటికి సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని దారిగూడెం గ్రామానికి చెందిన వడ్డేపల్లి యాదగిరి కుటుంబానికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ కంటెస్టెంట్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ రూ.5000 ఆర్థిక సాయాన్ని శనివారం అందించారు. ఇటీవల యాదగిరి అనారోగ్యంతో మృతి చెందడంతో ఈ సాయం అందించినట్టు స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దాది రమేష్, నాయకులు దేవేందర్ ,మోత కృష్ణ, ఎంకిరిగారి రవి తదితరులు పాల్గొన్నారు.



వాణిజ్య పంటలపై అవగాహన

నవతెలంగాణ-కొండాపూర్

మండలంలోని అనంతసాగర్ గ్రామ ఎఫ్‌పీజీ మహిళా రైతు సాగు చేసిన తమలపాకు తోటను మహిళ వ్యవసాయ ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ సీఈఓ విజయరాజ్ శనివారం సందర్శించారు. వాణిజ్య పంటలు పండించడంలో రైతుల సమస్యలు తెలుసుకున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర వస్తుందా అని అడిగారు. కాగా రైతులు మధ్యవర్తులతో బుట్టకు రూ.3000 తీసుకొని వారానికి ఐదుసార్లు పూణే, తుల్జాపూర్, మహారాష్ట్రకు ఎగుమతి చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మహిళాసంఘం అధ్యక్షురాలుఅనసూజ, వీవోఏరాజాగౌడ్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ దేవిగా దుర్గామాత



నవతెలంగాణ-మునిపల్లి

దేవీ నవరాత్రుల సందర్భంగా మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గా దేవీ శనివారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి అయ్యప్ప సామీ, భక్తులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బీజేపీ మహా సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గుమ్మడిదల



మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మండలాధ్యక్షులు పలుగు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బీజేపీ మహా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని వర్గాల ప్రజలు, యువకులు ప్రతీ ఒక్కరూ బీజేపీ సభ్యత్వ నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ సభ్యులు గిద్దె రాజు, మాజీ మండల అధ్యక్షులు నర్సంపల్లి రాజిరెడ్డి, చింతల యాదగిరి, ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, భాస్కర్ గౌడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు సృజనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : మండల పరిధిలోని వావిలాలలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ సభ్యత్వం ఇంచార్జ్ బసవ లక్ష్మయ్య జిన్నారం మండల పార్టీ అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్యూరి రాజశేఖర్ రెడ్డి, పటాన్చెరు కన్వీనర్ శ్రీనివాస్ గుప్త, నాయకులు పాల్గొన్నారు.



గుంతల రోడ్లతో ప్రమాదాలు

- పట్టించుకోని అధికాకరులు, ప్రజాప్రతినిధులు
- ఎమ్మెల్యే సొంత గ్రామంలో చెరువులను తలపిస్తున్న గుంతలు
- శనివారం రోజున గుంతలో పడి ఓ చిరువ్యాపారికి గాయాలు



నవతెలంగాణ-ఝరాసంగం

గుంతల రోడ్లతో ప్రజలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఓ పక్క అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో రోడ్లన్నీ గోతులు పడి కుంటలను తలపిస్తున్నాయి. ఝరాసంగం గ్రామ సమీపంలో గోల్ గట్టు దగ్గర రోడ్డుపై మోకాలు లోతు గుంతలు పడి వర్షపు నీరు నిండి కుంటలను తలపిస్తోంది. తాజాగా శనివారం ఓ కూరగాయల చిరువ్యాపారి జహీరాబాద్ పట్టణం నుంచి కూరగాయలు తీసుకుని ద్విచక్ర వాహనంపై ఝరాసంగం వైపు వస్తుండగా గోతిలో పడి గాయాలపాలయ్యారు. ఇక మండలంలోని బీటీరోడ్ల పరిస్థితి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మండల కేంద్రం నుంచి ఏ గ్రామానికి వెళ్లాలన్న గుంతల రోడ్లే దర్శనమిస్తున్నాయి. ఝరాసంగం నుంచి రాయికోడ్, నారాయణఖేడ్, వట్టిపల్లి, ఇటు న్యాల్కల్ మండలాలకు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తారు. దాదాపు 100 గ్రామల ప్రజలు నిత్యం వివిధ పనుల రీత్యా జహీరాబాద్ పట్టణానికి ప్రయాణం చేస్తారు. మరోపక్క జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైన శ్రీ కేతకి సంగమేశ్వర దేవస్థానానికి రెండు తెలుగు రాష్ట్రాలే కాకుండా మహారాష్ట్ర కర్ణాటక నుండి భక్తులు వస్తుంటారు. దాంతో నిత్యం రాకపోకలు సాగించే పొరుగు రాష్ట్రాల ప్రజలతో పాటు స్థానిక ప్రజలకు ఈ గుంతలు ప్రమాదంగా మారాయి. ఎమ్మెల్యే తన సొంత గ్రామంలోని సమస్యలు ఈ విధంగా ఉంటే ఇక మిగిలిన గ్రామాల సమస్యలపై ఎలా స్పందిస్తారు? అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయించి ప్రజలను ప్రమాదాల బారిన నుంచి రక్షించాలని కోరుతున్నారు.



గడ్డం వెంకటస్వామికి ఘన నివాళి

నవతెలంగాణ-సంగారెడ్డి

కార్మిక యోధుడు, దళిత వర్గాల స్ఫూర్తి ప్రదాత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పరితపించిన వ్యక్తి, కేంద్ర మాజీమంత్రి కీర్తిశేషులు గుడిసెల గడ్డం వెంకటస్వామి 95వ జయంతిని జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ జిల్లా కార్యాలయంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు నాగయ్య, రామారావు, తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్, అశోక్, పురుషోత్తం, మొగులయ్య, మాన్నయ్య, ప్రసాద్, యాదగిరి, శంకర్ నాయక్, సురేష్ నాయక్, తరుణ్ తదితరులు ఉన్నారు.



వెల్టూరి యువతికి గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు

నవతెలంగాణ-సదాశివపేట

మండల పరిధిలోని గల వెల్టూరు గ్రామానికి చెందిన ఎం.సౌమ్య గాంధీ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సంపాదించింది. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. గాంధీ మెడికల్ కాలేజీలో సౌమ్య సీటు సంపాదించడం వెల్టూరు గ్రామానికే గర్వకారణమన్నారు. ఇదే విధంగా గ్రామంలోని యువతి, యువకులు చదువులో ఉన్నత శిఖరాలు అధిరోహించా లన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ గౌడ్, శేఖర్ గౌడ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో బతుకమ్మ సంబురం







నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీఐఐసీ చైర్మెన్ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, సీడీసీ చైర్మెన్ గడిల రామ్‌రెడ్డి, కుమారి జయరెడ్డి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం తెలంగాణ సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను నిర్వహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఐపిఈ మార్చి 2024లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి వినాయకసాగర్‌లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు, డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

జహీరాబాద్ : గాయత్రి జూనియర్ కళాశాల ఆవరణలో విద్యార్థులు రకరకాల పూలను పేర్చి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ శాంత కుమార్ హాజరై.. జ్యోతి ప్రజ్వలన చేసివేడుకలు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. నేడు పోటీ విద్యా విధానంలో క్రీడలు మానసికంగా ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, అధ్యాపకులు మహేష్, నాగరాజు, సంగీతలక్ష్మి, పద్మజ, జ్యోతి, వనజ, ప్రశాంతి రెడ్డి, శివ కమార్, జైపాల్, సంతోష్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

సంగారెడ్డి : సంగారెడ్డి మల్కాపూర్ చౌరస్తా వద్దగల శ్రీ అక్షయ జూనియర్ కాలేజీలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీశైలం మాట్లాడుతూ.. ప్రతీయేడు తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేల కళాశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వీరప్ప, డైరెక్టర్లు భానుచందర్ రెడ్డి, రాజు గౌడ్, సుధాకర్ జోషి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులను దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దాలి

ఎమ్మెల్యే చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, అధ్యాపక పురస్కారాలను సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా పీఎస్‌ఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతల మీదుగా ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనకు కొంతఆరోగ్యం బాగోలేకున్నా.. నిండు మనసుతో ఆశీర్వదించిన వారికి పాదాభివందనాలు తెలిపారు. ప్రపంచ ఉపాధ్యాయ దినో త్సవం రోజున ఉపాధ్యాయులను సత్కరించుకోవడం సంతో షంగా ఉందన్నారు. విద్యార్థులను దేశం గర్వించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. రాజకీయ నాయకున్ని మెచ్చుకునే వాళ్ళు ఉంటారు, విమర్శించే వాళ్ళు ఉంటారు కానీ ఉపాధ్యాయున్ని విమర్శించే వాళ్ళు ఉండరన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను, హక్కుల సాధనలో వారివెంట ఉంటాన న్నారు. ఈ కార్యక్రమంలో కాసాల బుచ్చిరెడ్డి, విజయేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నర్సింలు, కొత్తపల్లి చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-సదాశివపేట

ఉజ్వల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోని ఉన్నదని.. మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సదాశివపేట పట్టణ సీఐ మహేష్ గౌడ్ అన్నారు. ఉజ్వల కళాశాల ఫ్రెషర్స్ పార్టీని కళాశాల ప్రిన్సి పాల్ కూచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్‌గార్డెన్‌లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి సీఐ హాజరై.. జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాటాడుతూ.. చదువుతోనే సంస్కారం ఏర్పడుతుందన్నారు. కష్టపడి, ఇష్టపడి చదివినప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, గంజాయి, సిగరెట్ల వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గురువులను, తల్లితండ్రులను గౌరవించి పట్టుదలతో చదివి ఉన్నత స్థాయి మార్కులు సాధించాలన్నారు. అనంతరం ప్రతిభావంతులకు గోల్డ్ మెడల్స్‌తో పాటు మెమొంటోళ్లను సీఐ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జీనియస్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రణీతరెడ్డి,నాగనాథ్, వైస్ ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ పోల వెంకటేశం, డైరెక్టర్ రఘువరన్ రెడ్డి, లెక్చరర్లు నర్సింలు, ప్రవీణ్, చంద్రశేఖర్, రంగయ్య, సంగమేశ్వర్ రెడ్డి, నరేష్, సునీత, ప్రియాంక, వరలక్ష్మి, మమతా వైష్ణవి, రాజు పాల్గొన్నారు.

ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి





నవతెలంగాణ-జహీరాబాద్

మహమ్మద్ ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మజ్లిస్ పార్టీ జహీరాబాద్ అధ్యక్షులు ముహమ్మద్ అత్హర్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జహీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ రామ్‌మోహన్‌రెడ్డికి శనివారం ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మహమ్మద్ ప్రవక్త (స) గౌరవాన్ని అవమానించిన యతి నర్సింహానంద సరస్వతిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పవిత్ర ప్రవక్త పై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించడం వల్ల ముస్లిం సమాజానికి బాధ కలిగిందన్నారు. అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మొహియుద్దీన్ గౌరి ,పురపాలక సంఘం మాజీ వైస్ చైర్మన్ అజ్మత్ పాషా, సంయుక్త కార్యదర్శి షేక్ రియాజ్ వివిధ వార్డుల అధ్యక్షులు అబ్దుల్ రహీం, ముహమ్మద్ అయూబ్, సయ్యద్ మొహ్సిన్ తదితరులు పాల్గొన్నారు.

కోహిర్ : ప్రవక్త పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన నర్సింహానందపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఐ సతీష్‌కు ముస్లిం సోదరులు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా అతడు అనేకసార్లు ప్రవక్తను దూషించాడని.. కాబట్టి వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.



ఆక్రమణకు గురైన పిన్నకుంట!

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని జాతీయ రహదారి 65 అయ్యప్ప మందిరానికి సమీపంలో గల పిన్నకుంట పూర్తిగా ఆక్రమణకు గురైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలుగు లేకపోతే కట్ట తెగిపోయే ప్రమాదం ఉన్నదని శ్రీరామ్ నగర్ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి పారుదల శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అలుగులు, కుంటలు, కాలువలు యథేచ్ఛగా ఆక్రమణకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ విషయమై డీఈ బాల గణేష్ వివరణ కోరగా.. కుంటకు సంబంధించి పలుమార్లు మట్టిని తొలగించి.. మళ్లీ అదేవిధంగా మట్టిని వేస్తున్నారన్నారు. గత నెలలో కురిసిన వర్షాలకు కుంటకు సంబంధించి అలుగు మీదికి వెళ్లి నీరు బయటికి వెళ్లేలా చేశామన్నారు. కానీ కొందరు రాజకీయ నాయకులు పదే పదే మట్టిని వేస్తున్నారన్నారు.

IN THE COURT OF THE
HON'BLE III ADDITIONAL
JUNIOR CIVIL JUDGE CUM
EXCISE COURT
AT : SANGA REDDY
OS. NO. 764 OF 2024

Between:-

1) T. Eswar Goud S/O Late. T.Narayana Goud Aged About 45 yrs, Occ:- Business, R/o #3-67, Venkat Reddy Nagar Colony, Bollaram Village, Jinnaram Mandal, Sanga Reddy District, Telanagana State. Pincode - 502325

2) Timmapuram Laya D/O T. Eswar Goud. Aged About 17 Years, Occ:- Student,

3) Timmapuram Dheraj Goud S/O T.Eswar Goud, Aged About 13 Years, Occ:-Student (2 & 3) are being minors Represented by Their Natural Father-cum-Guardian i.e T. Eswar Goud herein Plaintiff No.1.

All are Residence R/o #3-67, Venkat Reddy Nagar Colony. Bollaram Village. Jinnaram Mandal, Sanga Reddy District, Telanagana State. Pincode - 502325 ... Petitioner/Plaintiff

AND

1. The Tahsildar, Jinnaram Mandal, Jinnaram, Sangareddy District, Telangana State Pin Code: 502319.

2) All Concerned.

...Respondents/Defendants

NOTICE

Please take notice that above named plaintiff has filed the above said suit no OS NO. 764 OF 2024 against you for declaration of status to declare them as absolute owners and legal heirs of Late. Thimmapur Lakshmi@T.Laxmi in respect of suit schedule of property as mentioned in suit schedule. The above said suit is posted on **29-10-2024** at 10:30 AM for your appearance before the hon'ble court. Therefore you are any person have any objections in declaring them as absolute owners and legal heirs, are hereby directed to appear before the hon'ble court either in person are through counsel / pleader / Advocate on the said date and time failing which matter will be heard and Determined in your absence as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)

SK. JAVEED ALI
B Com, LL.M. (ADR)
ADVOCATE
13-4-58, V. Rama Rao Nagar, Moti Nagar, Borabanda. Hyderabad-500114, Ph:9848280427

క్రషర్ల టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-జిన్నారం



కంకర క్రషర్ల వల్ల ప్రధాన రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేస్తూ మాదారం మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, జానకంపేట మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు గ్రామస్తులు కలిసి పలు కంకర క్రషర్ల టిప్పర్లను శనివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కంకర క్రషర్ల వల్ల జరుగుతున్న అనేకమైన ఇబ్బందులను వివరిస్తూ గత సోమవారం జిల్లా కలెక్టర్‌కు, మైనింగ్ విభాగం అధికార బృందానికి ఫిర్యాదులు చేసినప్పటికీ.. ఫలితం లేకుండా పోయిందన్నారు. నిబంధనలు తుంగలో తొక్కి సామర్థ్యానికి మించిన టిప్పర్లు తిరగడం వల్ల రోడ్లు మొత్తం ధ్వంసమవుతున్నాయన్నారు.అక్రమంగా తిరుగుతున్న టిప్పర్ల విషయమై ఆర్టీవో అధికారులకు విన్నవించామని, గుంతలు పడిన రోడ్డును బాగు చేసేందుకై అక్కడ కొన్ని టిప్పర్లను ఖాళీ చేయించినట్టు మాజీ సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్ తెలిపారు. కాగా ఈ కంకర క్రషర్లను వెంటనే తొలగించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాదారం గణేష్, విజయ్ గౌడ్, రమేష్, నర్సింగ్ రావు బృందం మాదారం పరిసర గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు నుంచి జారిపడి యువకుడికి గాయాలు

నవతెలంగాణ-చౌటకూర్



ఆర్టీసీ బస్సు నుంచి జారిపడడంతో యువకుడికి తీవ్ర గాయాల య్యాయి. ఈ ఘటన శివంపేట్ గ్రామ శివారులో శనివారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సుల్తాన్‌పూర్ వద్ద గల రెస్టారెంట్‌లో పనిచేసే బీహార్‌కు చెందిన యువకుడు.. సంగారెడ్డి నుంచి జోగిపేట వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదశాత్తు అతడు శివంపేట గ్రామ శివారులో గల రైస్‌మిల్ వద్ద బస్సు నుంచి జారిపడ్డాడు. అతడి ఎడమ కాలు విరిగిపోవడంతో పాటు తలకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పుల్కల్ ఎస్సై క్రాంతికుమార్, సిబ్బంది అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



సింగూరు ప్రాజెక్టుకు భారీగా వరదనీరు

అప్రమత్తమైన అధికారులు

రెండు గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

నవతెలంగాణ-పుల్కల్

భారీ వర్షాలకు సింగూరు ప్రాజెక్టులోకి పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరుతున్నది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై శనివారం మధ్యాహ్నం ప్రాజెక్టు 11వ గేటు మరియు ఆరో గేటు ద్వారా 19.985 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దాంతో మంజీరా పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు సూచించారు. మత్స్యకారులు గానీ, గొర్ర కాపరులు, పశు కాపరులు మంజీరా నది వైపు వెళ్లొద్దన్నారు.

ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

- కళాశాల ప్రిన్సిపల్ ప్రభావతి



నవతెలంగాణ-తూప్రాన్

బతుకమ్మ సంబరాలలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ప్రిన్సిపల్ ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల లోని విద్యార్థినిలు, మహిళా అధ్యాపకులు వివిధ రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి కళాశాల ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో ఆటలాడారు.ప్రిన్సిపల్ ప్రభావతి మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గోవర్ధన్, అధ్యాపక బృందం కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

పురుగుల మందుతాగి యువకుడు మృతి



నవతెలంగాణ-తూప్రాన్

మండలంలోని వెంకటాయిపల్లి గ్రామంలో కిష్టారం ఎల్లేష్ భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శివానంద్ తెలిపిన వివరాల ప్రకారం కిష్టారం ఎల్లేష్ (36) కూలి పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు. 13 సంవత్సరాల క్రితం వివాహం ఎల్లేష్ వివాహంరాగా, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుటుంబ కలహాలతో ఎల్లేష్ భార్య తల్లిగారింటికి వెళ్లింది. పెద్దమనుషులు చెప్పిన భార్య తిరిగి రాకపోవడంతో మనస్థాపానికి గురై ఎల్లేష్ పురుగు మందు తాగగా, చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి సోదరుడు కిష్టారం శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివానంద్ తెలిపారు.

పోలీస్ స్టేషన్ కోసం స్థల పరిశీలన



నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

హవేలీ ఘనపూర్ శివారులో పోలీస్ స్టేషన్ నిర్మాణం కోసం గతంలో స్థలం కేటాయించడంతో డిఎస్పి రంగ నాయక్ స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి గతంలో సర్వేనెంబర్ 407లో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించారని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిశీలించినట్లు తెలిపారు. ఆయన వెంట ఏఎస్ఐ సమీఉద్దీన్, సిబ్బంది నవీన్ తదితరులు ఉన్నారు.

లింక్ రోడ్డుకు బీటీ రోడ్డు వేయాలి



నవతెలంగాణ-నిజాంపేట్

మండలం పరిధిలోని కాశీంపూర్ తండా రెండవ వార్డు మీదుగా తిప్పనగుల్ల వరకు ఉన్న లింకు రోడ్డుకు బీటీ రోడ్డు వేయాలన్నారు. ఈ రోడ్డు మంజూరు అయిన ఇంకా పనులు ప్రారంభించడం లేదని తండావాసులు తెలిపారు. వర్షం నీరుతో గుంతల మయంగా మారి ఉన్న రోడ్డుతో తండావాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కాశీంపూర్ తండా రెండవ వార్డు తండా తిప్పనగుల్ల మట్టి రోడ్డుతో పూర్తిగా గుంతల మాయమై బురదలో నడవలేని పరిస్థితి ఉన్నదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని కాశీంపూర్ తాండ రెండవ వార్డు తిప్పనగుల్ల రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని వేడుకున్నారు.

కౌండిన్య యూత్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్‌లో వీర హనుమాన్ దేవాలయంలో కౌండిన్య యూత్ సభ్యుల ఆధ్వర్యంలో పురోహితులు విశ్వేశ్వర శర్మచే హనుమాన్ విగ్రహానికి చంద్రం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గ భవాని మాలదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. కౌండిన్య యూత్ సభ్యులు నాతి వంశీ గౌడ్, బక్కన్న కృష్ణ గౌడ్, బీజేపీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, బాబా గౌడ్, వెంకటేష్ గౌడ్, పాతూరి నరేష్ గౌడ్, నాతి ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

టెలికం బోర్డు కమిటి సభ్యునిగా రమేశ్



నవతెలంగాణ-నిజాంపేట

టెలికం బోర్డు అడ్వైజర్ కమిటీ సభ్యునిగా ఆకుల రమేశ్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శీను, నాయకులు శ్రీనివాస్, వేల్పుమల సిద్దరాములు, చింతల శేఖర్, వెల్మల రమేశ్, కుస్తీ శంకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. టెలికం సేవలను విస్తరించడంలో తాను కృషి చేస్తానన్నారు.

ఆర్ అండ్ బి రోడ్డు కజ్జా

- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కాశీపూర్ తండాకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కబ్జాకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. కాసింపూర్ తాండ నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ అయినందున తండాకు రాకపోకలు రవాణా చేయాలంటే రోడ్డు ఇబ్బందిగా ఉందన్నారు. రోడ్డును కబ్జా చేయడంతో గ్రామస్తుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. రోడ్డుమీద పోల్స్ వేసి కంచె ఏర్పాటు చేసే ప్రమాదం ఉందని, ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వెంటనే కబ్జాకు గురైన రోడ్డును కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆర్డిఓ కార్యాలయంలో వెంకటస్వామి జయంతి

- ఆర్డీవో జయచంద్రారెడ్డి



నవతెలంగాణ తూప్రాన్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా తూప్రాన్ ఆర్‌డీఓ కార్యాలయంలో కాకగా ప్రసిద్ధి చెందిన కీ.శే గడ్డం వెంకటస్వామి జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఆర్డీవో జయచంద్రా రెడ్డి కాకా వెంకట్ స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ వారిచే డయాబెటిస్ పరీక్షలు

నవతెలంగాణ-చేగుంట: చేగుంట పట్టణ కేంద్రం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ పర్మనెంట్ ప్రాజెక్టులో భాగంగా శనివారం పదిమంది పేషెంట్లకు డయాబెటిక్ పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యమే మహాభాగ్యం, ఉరుకులు పరుగుల రోజుల్లో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదని, ఎక్కువ ఆలోచించడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యులు తెలిపారు.

గడ్డం వెంకటస్వామి సేవలు ఆదర్శనీయం









నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

పేద ప్రజలకు, బడుగుబలహీన వర్గాలకు తన సేవలను అందించిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి కేంద్ర మంత్రిగా అనేక హోదాలలో పనిచేస్తూ పేద ప్రజలకు, బడుగుబలహీన వర్గాలకు తన సేవలను అందించారని, ముఖ్యంగా పేదలకు ఇళ్ళ స్థలాల కోసం ప్రభుత్వ భూములు ఇప్పించడానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి వై.దామోదర్ రెడ్డి, బిసి సంక్షేమ అధికారి నాగరాజు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నరేందర్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొనారు.

మహానేత గడ్డం వెంకటస్వామి

జిల్లా అదనపు ఎస్పీ మహేందర్

సమకాలిన రాజకీయాలలో విశిష్టమైన రాజకీయ శైలిని అవలంబించిన మహానేత మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి అని మెదక్ అదనపు ఎస్పి మహేందర్ అన్నారు. జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎస్. మహేందర్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. మొదట వెంకటస్వామి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ దళితులంటేనే వివక్షకు గురౌతున్న పరిస్థితుల్లో తిండి, గుడ్డ, గూడు ఉంటే చాలు అనుకునే దళిత సమాజం నుంచి భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు వెంకటస్వామి అని అన్నారు. బడుగుల అస్తిత్వం కోసం తన జీవితాంతం శ్రమించి శ్రామికులు, పేదలకు గూడు కల్పించేందుకు గుడిసెలు వేయించి తన ఇంటిపేరే గుడిసెల వెంకటస్వామి అనుకునేలా సేవలందించిన గొప్ప నాయకుడు కాకా అని అన్నారు. పేదలకు పక్కా ఇండ్లు కట్టించడంలో దేశంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అగ్రగామి కావడానికి ఆయనే కారణమన్నారు. ప్రజాప్రతినిధిగా, మంత్రిగా కేంద్ర ప్రభుత్వంలో కూడా బడుగుల కోసం ఎన్నో పథకాల రూపకల్పనకు తన ఆలోచనలతో భాగస్వామ్యం ఉన్న నాయకుడని కొనియాడారు. దళితులు విద్య ఉంటేనే తమ జీవితాలను బాగు చేసుకోగలరని విద్యా సంస్థను ఏర్పాటు చేసి లక్షలాది మందికి విద్యను అందించిన నాయకుడన్నారు. కార్మికశాఖను పటిష్టం చేయడమే కాకుండా అభాగ్యులను ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించిన నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ సి.ఐ మధుసూదన్ గౌడ్, మినిస్టీరియల్ సిబ్బంది సూపరింటెండెట్ మణి, వలియా నాయక్, అనురాధ, సలీం, సాగర్, సిసి శ్రీనివాస్ రెడ్డి, ఎఆర్ ఎస్.ఐ నరేష్, మహిపాల్ పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో దళిత సంఘాల సభ్యుల ఆధ్వర్యంలో గడ్డం వెంకట్ స్వామి 95వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన ఆశయ సాధన దిశగా నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ మాజీ ఉపసర్పంచ్ కోమట బాబు, మాల మహానాడు మండలాధ్యక్షుడు బండారి చంద్రయ్య, అర్జున్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ కార్యాలయంలో జి.వెంకటస్వామి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజు, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శనివారం వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటస్వామి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, కుమ్మరి రఘుపతి, జమాల్పూర్ లక్ష్మీబాయి నర్సోజి, కాంగ్రెస్ నాయకులు తిమ్మాపురం నర్సింలు, మున్సిపల్ జూనియర్ అసిస్టెంట్ దుర్గయ్య, సీనియర్ ఎకౌంటు ఆఫీసర్ శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, వార్డు ఆఫీసర్లు సాయిలు, మన్నె భాస్కర్, శ్రీకాంత్, దేవరాజ్, రంజిత్ , జవాన్లు ఇర్ఫాన్, వెంకటేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ పనులు చేసుకొని ఆదర్శంగా నిలవాలి

- జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎంబి ఇంట్రా)సంపత్ కుమార్





నవతెలంగాణ-చేగుంట

గ్రామాల్లో మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు మనమే చేసుకొని గ్రామానికి నీటి సహాయకులు ఆదర్శంగా నిలవాలనీ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎం బి ఇంట్రా) సంపత్ కుమార్‌లు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమాన్ని మిషన్ భగీరథ ఏఈఈ దివ్యశ్రీ నిర్వహించారు. నీటి సహాయకుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి జడ్పీ సీఈఓ ఎల్లయ్య హాజరై మాట్లాడారు. గ్రామాలలో మిషన్ భగీరథ పైప్‌లైన్లు పగలడం, కొత్త కలెక్షన్లు ఇవ్వడం, ఇలా ఎన్నో చిన్నచిన్న రిపేర్లు ఈ నాలుగు రోజుల శిక్షణ తరగతులలో ఓపికతో నేర్చుకుని, మన గ్రామంలో పనిని మనమే చేసుకోవాలని, ఈ చిన్న పనులకు బయటవారిని తీసుకువస్తే ఎక్కువ డబ్బులతో పాటు మనం కూడా నష్టపోతామన్నారు. శిక్షణలో నేర్చుకున్నదంతా వృధా కానీయకుండా చిన్న చిన్న మెకానికల్ పనులు చేసుకొని వాటికి అయ్యే ఖర్చులను మనమే ఉపయోగించుకుంటే ఎంతో మేలన్నారు. నాలుగు రోజుల శిక్షణలో పాల్గొన్న నీటి సహాయకులను అభినందించి, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్నారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం బి గ్రేడ్ మెదక్ పల్లవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దివ్యశ్రీ, నార్సింగ్ స్వప్న, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుకు ప్రత్యేక కౌంటర్

73

తూప్రాన్ ఆర్డీవో జయచంద్రా రెడ్డి

నవతెలంగాణ - తూప్రాన్

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు త్వరలో జరిగే ఎన్నికల కోసం ఓటరు నమోదు ప్రక్రియ గత సోమవారం ప్రారంభం అయిన సంగతి తెలిసిందే. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రస్తుతం 15 కొత్త జిల్లాలు ఉన్నాయి. నేరుగా కానీ లేదా ఆన్లైన్‌లోగాని రెండు విధానాల్లో ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. 3 సంవత్సరాల ముందు డిగ్రీ ఉత్తీర్ణులైన వారు, ఈ నాలుగు జిల్లా పరిధిలో సాధారణ నివాసితులైన వారు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆర్డీవో జయచంద్రా రెడ్డి తెలిపారు. గత 6 సంవత్సరాల్లో కనీసం 3 సంత్సరాలు ఉన్నత పాఠశాల లేదా అంతకంటే ఎక్కువ స్థాయి గుర్తింపు ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు/అధ్యాపకులు అయి ఉండి, ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో సాధారణ నివాసం ఉన్నవారు ఫారం 19 ద్వారా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్‌గా నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అర్హులైన వారందరూ నేరుగా తహశీల్దార్, ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తులను అందజేయవచ్చని ఆయన చెప్పారు. సీఈఓ తెలంగాణ అనే వెబ్సైట్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ ఏడాది నవంబరు మొదటి వారం నాటికి కొత్త ఓటరు జాబితాను రూపొందించాలని ఎన్నికల సంఘం ఆదేశించినట్లు ఆయన అన్నారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6 వరకు ఓటరు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, ఆ తరువాత సవరణలు గడువు ఇచ్చి డిసెంబర్ 30న తుది ఓటరు జాబిత వెల్లడించనున్నారన్నారు. ఐదేళ్ల కిందట ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఓటు వేసిన వారంతా తిరిగి కొత్తగా ఓటర్‌గా నమోదు చేసుకోవాని తెలిపారు. పాత ఓటర్ జాబితాలో పేరు ఉందని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఇప్పుడు మళ్లీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. దీని ప్రకారమే త్వరలో జరిగే ఎన్నికల్లో ఓటు వేసే అవకాశాన్ని కల్పిస్తారని ఆయన చెప్పారు.



వాహనం బోల్తా పడి ఒకరు మృతి



నవతెలంగాణ - చేగుంట

మండల కేంద్రం 44వ జాతీయ రహదారి రెడ్డిపల్లి హైవే బ్రిడ్జి పక్కన ఊర చెరువు సమీపంలో ఓ వ్యక్తి ప్రయాణిస్తున్న వాహనం కరెంటు స్తంభాన్ని ఢీకొని బోల్తా పడి ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా బేతంచెర్ల మండలం బల్లాలపల్లి గ్రామానికి చెందిన యల్ల నాగయ్య (43) అడ్డాపై కూలిగా పని చేస్తున్నాడు. ఈ నెల 4వ తేదీ ఉదయం అడ్డా మీద కూలి పని కోసం వెళ్లగా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మన్నెగూడకు చెందిన వీరముష్టి నాగేశ్వరరావు స్క్రాప్ వ్యాపారం చేస్తూ పని కోసం నాగయ్యను ఆర్మూర్‌కు తీసుకు వెళ్ళాడు. స్క్రాప్ లోడ్ చేసుకొని తిరిగి వస్తున్న క్రమంలో చేగుంట మండల కేంద్రం 44వ జాతీయ రహదారి హైవే బ్రిడ్జి ఉరచెరువు సమీపంలో అతివేగంగా వాహనం నడపగా అట్టి వాహనం కరెంట్ స్తంభాన్ని ఢీకొట్టి పల్టీ కొట్టింది. వాహనంలో ఉన్న యల్ల నాగయ్య కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి నాగయ్య భార్య ఈశ్వరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకుడు మృతి





నవతెలంగాణ-చేగుంట

ద్విచక్ర వాహనం వేగంగా నడుపుతూ అదుపుతప్పి బ్రిడ్జిని ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన చేగుంట మండలం పొలంపల్లి గ్రామ శివారులో శనివారం చోటు చేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం వెల్దుర్తి మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన గంపల గూనయ్య (28)కు రుక్మాపూర్ గ్రామానికి చెందిన మేకల మున్నితో వివాహం జరిగింది. గూనయ్య ఇల్లరికం అల్లుడుగా ఉంటున్నాడు. శంకరంపేట మండలం చందంపేట గ్రామంలోని ఎంఎస్ఎన్ కంపెనీలో కూలీ పని చేసుకుంటున్నాడు. ప్రతిరోజు తన పల్సర్ బైక్‌పై పనికి వెళ్తాడు. శనివారం సాయంత్రం బైక్‌పై వెళ్తూ అజాగ్రత్తగా నడుపుతూ మండలంలోని పోలంపల్లి గ్రామ శివారులోని బ్రిడ్జి దగ్గర అదుపుతప్పి రోడ్డుపై పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తల్లి గంపల బాలమని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొలువు దీరిన అన్న పూర్ణ దేవి



నవతెలంగాణ-నంగునూరు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట జిల్లా నంగునూరు మండల వ్యాప్తంగా దుర్గా మాత అమ్మవారికి భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం అమ్మవారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మాత అమ్మవారికి గ్రామ ఆడపడుచులు 108 రకాల నైవేద్యాలను సమర్పించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు. ఇదిలా ఉండగా నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువజన సంఘాలు, మహిళా భక్త బృందం సంయుక్తంగా గ్రామంలో తొలి సారిగా దుర్గా మాత అమ్మవారిని మండపంలో ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేపడుతున్నారు. గ్రామంలో మొదటి సారిగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాటుకు యువజన సంఘాలు, మహిళా భక్త బృందం సంయుక్తంగా ముందుకు రావడం పట్ల పలువురు వారిని అభినందిస్తున్నారు.

ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో మాజీ కేంద్ర మంత్రి గుడిసెల వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం హుస్నాబాద్ లోని మున్సిపల్ కార్యాలయం, అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి గుడిసెల వెంకటస్వామి(గడ్డం వెంకటస్వామి) జయంతి వేడుకలను నిర్వహించినట్లు మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్, వైస్ చైర్ పర్సన్ అనిత , కౌన్సిలర్స్ నళిని దేవి , కో ఆప్షన్ మెంబర్స్ శంకర్ రెడ్డి , ఆయూబ్ , ప్రజా ప్రతినిధులు ఆకుల వెంకన్న , కేడం లింగమూర్తి, డాక్టర్ రవి, మున్సిపల్ అధికారులు బాల ఎల్లం , కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్ కోర్టు ఏజీపీగా కిరణ్ సాగర్ రావు నియామకం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ కోర్టు ఏజీపీగా కిరణ్ సాగర్ రావును నియమిస్తూ రాష్ట్ర న్యాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. గజ్వేల్‌లో శనివారం కిరణ్ సాగర్ మాట్లాడుతూ.. ఏజీపీగా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఇచ్చిన పదవికి వన్నె తెచ్చే విధంగా కృషి చేస్తానని ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ సేవలపై అవగాహన



నవతెలంగాణ -నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలను కళాకారులచే శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నంగునూరు బ్రాంచ్ మేనేజర్ అనిల్ కటికల మాట్లాడుతూ బ్యాంకు సేవలపై వినియోగదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ ఆఫీస్ బిజినెస్ రిలేషన్ షిప్ మేనేజర్ ఏ. రంజిత్ కుమార్, విజిలెన్స్ ఆఫీసర్ వై. రవి తేజ , బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ



నవతెలంగాణ -కొండపాక

కుకునూర్ పల్లి మండలంలోని కుకునూర్ పల్లి, బొబ్బయి పల్లి, ముద్దుపూర్ గ్రామాల పారిశుద్ధ్య కార్మికులకు బతకమ్మ , దసరా పండగలు పురస్కరించుకుని శనివారం కుకునూర్ పల్లి మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ తన స్వంత నిధులతో బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయడంలో ఎంతో తృప్తి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమణమూర్తి పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కోనాయిపల్లి వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వీట్లు, పండ్లు, ఫలాలను అందించారు. కేకును కట్ చేసి పంచి పెట్టారు. నంగునూరు మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, స్నేహితులు, తదితరులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య



నవతెలంగాణ-మిరుదొడ్డి

కడుపునొప్పి భరించలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మిరుదొడ్డి మండలంలో చోటుచేసుకుంది. మిరు దొడ్డి మండలం అందే గ్రామానికి చెంది న తరుణ్(19) అనే విద్యార్థి పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఎస్సై పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. విద్యార్థి తరుణ్ గత కొద్ది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడని , ఆసుపత్రులకు తిరిగినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. గత రెండు రోజుల క్రితం తీవ్ర కడుపునొప్పి రావడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించడంతో చికిత్స పొందుతూ, ఆసుపత్రిలో తరుణ్ మృతి చెందడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విద్యార్థి మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. విద్యార్థి ఆత్మకు చేసుకోవడం బాధాకరమన్నారు కుటుంబం అధైర్య పడవద్దని బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక చొరవతో పలువురికి మంజూరైన రూ.74,500 ల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ ఎఫ్) చెక్కులను శనివారం అందజేయడం జరిగిందని 11వ వార్డు కౌన్సిలర్ నందాల శ్రీజ శ్రీకాంత్ తెలిపారు. దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేటలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కౌన్సిలర్ శ్రీజ కృతజ్ఞతలు తెలిపారు.

భాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత


- మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పేద బడుగు బలహీన వర్గాల కోసం సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందని గజ్వేల్ మండలం కొల్గూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతి స్వామి అన్నారు. గ్రామం చెందిన మూడు కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్య ఖర్చులు అధికమైతే సీఎంఆర్ఎఫ్ సదుపాయాన్ని వాడుకోవచ్చని గుర్తు చేశారు. ఇందులో భాగంగా కొల్గూర్ గ్రామానికి చెందిన కొంచెం మా బాల లక్ష్మి రూ.19 వేలు, చెన్న సువర్ణ రూ.13.5వేలు, జీడిపల్లి కరుణాకర్ రూ.36 వేలు ఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసేమన్నారు. ఈ మూడు కుటుంబాలకు సుమారు రూ. 70 వేలు చెక్కులు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ గొల్ల స్వామి, బీఆర్ఎస్ నాయకులు పురం ఆంజనేయులు, జీడిపల్లి నారంరెడ్డి, పురం ఆంజనేయులు, మల్లం సురేందర్, నిరుడి రాములు, పురం అనిల్, శెట్టి స్వామి, గొడుగు భాస్కర్, గొడుగు నర్సిములు, గొడుగు ఆగయ్య, లచ్చపతి, పురం బాలమల్లు, అశని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నం మల్లారెడ్డి మృతి చెందడం బాధాకరం



నవతెలంగాణ-తొగుట

ఎన్నం మల్లారెడ్డి మృతి చెందడం బాధాకరమని సొసైటీ చైర్మెన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మండలం లోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఎన్నం మాల్లా రెడ్డి (90) అనారోగ్యంతో శనివారం తెల్లవారు జామున మృతి చెందాడు. జప్తి లింగారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్‌గా, సొసైటీ చైర్మెన్‌గా గ్రామానికి ఎన్నో సేవలను అందించారని గుర్తు చేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృత దేహనికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు సిలివెరీ మల్లారెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ ప్లీడర్‌గా న్యాయవాది రఫీయుద్దీన్

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా సీనియర్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టులకు మూడేండ్ల కాలానికి సిద్దిపేటకు చెందిన న్యాయ రఫీయుద్దీన్ ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులు అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహమ్మద్ రఫీయుద్దీన్ ను ప్రభుత్వ న్యాయవాదిగా నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. తనను ప్రభుత్వ న్యాయవాదిగా నిమించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజ నరసింహ, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, మాజి ఎమ్మెల్యే జగ్గా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ ఇంచార్జి పూజల హరికృష్ణ, జిల్లా అధ్యక్షులు నర్సా రెడ్డి, పార్టీ సీనియర్ నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎంసీలకు పాలకవర్గాల నియామకం ఎప్పుడో..?

- ఊరిస్తున్న పదవులు
- ఆశగా ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-దుబ్బాక

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై పది నెలలు కావస్తుంది. పదేళ్లుగా ఎలాంటి పదవులు లేకుండా పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నాయకులు కార్యకర్తలే కాకుండా ఇటీవల ఇతర పార్టీలోంచి కాంగ్రెస్‌లో చేరిన వారు సైతం నామినేటెడ్ పదవుల కోసం ఎప్పుడెప్పుడా అంటూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అయిన నాటి నుంచి కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డ నేటి వరకు కాంగ్రెస్ నేతలకు పదవులు లేకపోవడం పదేళ్లుగా పదవులకు నోచుకోని వారంతా ఇపుడు తమకే అంటే తమకే నామినేటెడ్ పదవులు వరిస్తాయంటూ ఊహల లోకంలో విహరిస్తున్నారు. ఎవరికి వారే తమకే చైర్మెన్ పదవి వస్తుందంటూ అనుకుంటున్నారు. ఈ తంతు సిద్దిపేట జిల్లా దుబ్బాకలో జరుగుతుంది. నియోజకవర్గంలో 5 వ్యవసాయ మార్కెట్ కమిటీలు (ఏఎంసీ) ఉన్నాయి. దుబ్బాక, మిరుదొడ్డి, దౌల్తాబాద్, తోగుట, చేగుంట మార్కెట్ కమిటీలు ఉండగా వీటికి పాలకవర్గాలను నియమించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దుబ్బాక ఏఎంసీ పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రద్దు చేయబడింది. ఇక మిరుదొడ్డి, దౌల్తాబాద్, తోగుట, చేగుంట ఏఎంసీలకు సుమారు రెండున్నర ఏళ్లుగా పాలకవర్గాలను నియమించలేదు. ఈ క్రమంలో ఇప్పుడా అప్పుడా అన్నట్లు ఊరిస్తున్న నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులు సర్వంత్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. జిల్లాలో 14 ఏఎంసీలు ఉన్నాయి. గజ్వేల్, చేర్యాల, బెజ్జంకి ఏఎంసీ చైర్మెన్‌లను ఇప్పటికే ప్రకటించారు. మిగతా మార్కెట్ కమిటీలకు తొందరగా పాలకవర్గాలు ఏర్పాటు చేయాలని పలువురు ఆశావాహులు కోరుతున్నారు.

20 ఏళ్లుగా కొనసాగుతున్న దుబ్బాక ఏఎంసీ..

కొత్త చైర్మెన్ ఎవరు.?

నియోజకవర్గ కేంద్రం అయిన దుబ్బాకలో వ్యవసాయ మార్కెట్ కమిటీని అప్పటి ఎమ్మెల్యే చెరుకు ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో 15 జూన్ 1999 లో నిర్మించారు. ఇప్పటివరకు దీనికి ఆరుసార్లు పాలకవర్గాలు నియమించబడ్డాయి ప్రస్తుతం 7వ పాలకవర్గం ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి వెలువడి నోటిఫికేషన్ కోసం సర్వత్రా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. తొలి ఏఎంసీ చైర్మెన్ గా 2000 ఏడాదిలో దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట వార్డుకు చెందిన అంబ్యాద సిద్దిరాములు నియమితులయ్యారు. ఆ తర్వాత దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన చందా శేఖరం, చాడ లక్ష్మీనరసింహారెడ్డి, గుండెల్లి ఎల్లారెడ్డి, బండి శ్రీలేఖ రాజు, అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డి పేటకు చెందిన చింతల జ్యోతి కృష్ణలు ఏఎంసీ చైర్మెన్లుగా కొనసాగారు. గతంలో చైర్మెన్ కేటగిరి బీసీ జనరల్ ఉండగా ఇప్పుడు ఓసీ జనరల్ రిజర్వేషన్ ఖరారయింది. దీంతో ఏఎంసీ పీఠం కోసం మున్సిపల్, మండలంలోని పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు చైర్మెన్ గిరీ కోసం తీవ్రంగా పోటీ పడుతున్నారు. ఎవరికి వారే కాంగ్రెస్ రాష్ట్ర నేతలు, మంత్రులను కలుస్తూ పైరవీలు కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఇదివరకే దుబ్బాక పాలకవర్గానికి సంబంధించిన వివరాలను అధిష్టానానికి పంపినట్లు సమాచారం అయితే అధిష్టానం ఎవరి పేరును ఖరారు చేయనుందోననేది వేచి చూడాల్సిందే.

కేసీఆర్ నిర్మించారు..రేవంత్ రెడ్డి కూల్చుతున్నారు

- సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ గుప్తా



నవతెలంగాణ- గజ్వేల్

రాష్ట్రాన్ని నవనిర్మాణం చేయాలని లక్ష్యంతో కేసీఆర్ నిర్మాణాలు చేపడితే అదే నిర్మాణాలను సీఎం రేవంత్ రెడ్డి కూల్చివేసి స్మశానంగా మారుస్తున్నారని సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ గుప్తా అన్నారు. విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ... మూసి ప్రక్షాళన గోదార నీళ్ల మూసిలోకి మళ్లించడం కేసీఆర్ లక్ష్యం పెట్టుకోగా ఆ లక్షణాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీరం చేస్తున్నారని మండిపడ్డారు. మూసి రివర్ వికారాబాద్ జిల్లాలోని మొదలై నల్లగొండ వరకు ఉంటుందని చెప్పారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నిర్వాసితుల డ్రైనేజీ చాలావరకు మూసిలోకి వెళుతుందని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో సందర్భాల్లో కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివినట్లు రేవంత్ రెడ్డి చాలా సందర్భాల్లో గుర్తు చేసినట్లు చెప్పారు. గుంపు మేస్త్రిగా అభివర్ణించినట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకున్నారని అన్నారు. మూసీ నదిపై కేసీఆర్ 32 ఎస్టీపీలను నిర్మించిండు అంటే సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ డ్రైనేజ్ వాటర్‌ని మంచినీటిగా మార్చే ప్రక్రియ ప్రారంభించినట్లు అన్నారు. బెస్ట్ ఎస్టీబీ కేటగిరీలో హైదరాబాద్‌కి 2022లో కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ చేతుల మీదుగా అవార్డు కూడా అందుకోవడం జరిగిం దన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ద్వారా మురికి వాటర్ ను డైరెక్టర్గా మూసిలోకి పోకుండా ఎస్టీపీలోకి మళ్లించున్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్మించి 365 రోజులు గోదారి నీళ్ల గజ్వేల్, హైదరాబాద్ ప్రాంత ప్రజలకు అందించిన ఘనత కేసీఆర్ దక్కుతుందన్నారు. అంతేగాకుండా హైదరా బాదు ప్రజలకు తాగునీరు కోసం మూసిలోనే ప్రవహించే విధంగా ఏర్పాటు చేశారన్నారు. ఇదే పనిని సీఎం రేవంత్ రెడ్డి ఎస్‌టీపీ గురించి ఆలోచించకుండా నిర్మాణాలు కూల్చి వేయడం మొదలు పెట్టినట్లు తెలిపారు. మూసి సుందీకం˘ణకు. రూ 1.50 లక్షల కోట్ల ఎందుకు అవసరమో ఇప్పటివరకు డీపీఆర్ రిపోర్టు ప్లానింగ్ను విడుదల చేయలేదన్నారు. గోదావరి నీళ్ల తీసుకొస్తానని చెప్పి మల్లన్న సాగర్, కాలేశ్వరం పనికిరాని ప్రాజెక్టులు కూలిపోయింది అని చెప్పడం ఎందుకని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ఉపయోగించకుండా గోదావరి నీళ్ల మూసీ నదిలోకి తీసుకొస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఎఫ్‌టీఎల్, బంపర్ జోన్ చెప్పి ఇప్పటి వరకు కూడా ఎఫ్‌టీఎల్ పరిధి పై విధి విధానాలు ఖరారు చేయకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే కొన్ని నిర్మాణాలను కూల్చి వేసిందన్నారు. దశాబ్దాల కాలంగా డబ్బులు పోగు చేసుకుని పేదలు చిన్నపాటి ఇళ్లను నిర్మించుకుంటే వాటిని ప్రభుత్వం కూల్చి వేసిందన్నారు. మూసి ప్రక్షాళన చేయకపోతే అక్కడే నివసించిన ప్రజలు మూసిలో కొట్టుకుపోతారేమోనే హడావుడి చేశారన్నారు. అప్పులు సప్పులు చేసి పేదలు చిన్నపాటి ఉపాధి ఏర్పాటు చేసుకుంటే నోటీసులు లేకుంటేనే కూల్చివేశారన్నారు. అందులో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు కానీ చూడకుండా రోడ్డుపైకి సామాగ్రిని బట్టలను పడేసి కూల్చినట్లు అన్నారు. గత ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి, పింఛన్ పెంపు, ఆసుపత్రిలో పౌష్టికాహారం అటువంటి విషయాలు ప్రతిపక్షాలు అడుగుతాయని హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రామాలు ఆడుతున్నారని ఆయన విమర్శించారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించడం లేదన్నారు. బతుకమ్మ చీరలు గురించి ఆలోచించకుండా డబ్బులు చెల్లిస్తామని ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. అంతేగాకుండా పింఛన్ సైతం నెల నెలకు రావడం లేదని ఆయన ఆరోపించారు. దొడ్డు బియ్యం కు బోనస్ లేదనడం సరైన విషయం కాదన్నారు. గ్రామ పంచాయతీలకు విద్యుత్ సరిగా అందించడం లేదని, మున్సిపాలిటీలకు నిధులు మంజూరు చేయడం లేదని ఇచ్చిన హామీలను మంజూరు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైం దన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు చేయాలి తప్ప వారిని రోడ్డున పడేసి సుంద్రీ కరణ చేస్తే ఏం లాభమని ఆయన ప్రశ్నించారు. ఆ సుందరీకరణలను చూసినందుకు ప్రజలు ఉండాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను శరవేయంగా అమలు చేయాలని కోరారు.

కను విప్పుతో ప్రజలు చైతన్యం కావాలి

- మూఢనమ్మకాలు నమ్మవద్దు
- గజ్వేల్ సీఐ బి.సైదా



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

ప్రజలు కను విప్పుతో చైతన్యం కావాలని, మూఢ నమ్మకాలను నమ్మవద్దని గజ్వేల్ సీఐ బి.సైదా అన్నారు. రాత్రి గజ్వేల్ మండలం పేరుపల్లి గ్రామంలో శుక్రవారం కనువిప్పు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సైదా మాట్లాడుతూ..పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచేందుకు కనువిప్పు అనే కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. గ్రామంలో జరిగే ప్రతి సమస్య పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లల ప్రవర్తనను గమనించవలసిన బాధ్యత తల్లిదండ్రుల పై ఉందన్నారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి, గూగుల్ పే, ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకుంటారన్నారు. గంజాయి, మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో ఉన్న యువకులు, పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలన్నారు. ఎక్కడికి వెళ్తున్నారు, ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు సహకరించాలని పేర్కొన్నారు. మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, సామాజిక రుక్మతల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, బిక్షపతి, ప్రకాష్, శైలజ, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా డిజిటల్ కార్డు నమోదు

- సీఎంఓ జాయింట్ సెక్రెటరీ సంగీత సత్యనారాయణ



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా డిజిటల్ కార్డు నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని సీఎంఓ జాయింట్ సెక్రెటరీ సంగీత సత్యనారాయణ అన్నారు. గజ్వేల్ పట్టణంలో 17వ వార్డులో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి డిజిటల్ కార్డు సర్వేను ఇరువురు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు కొరకు అధికారులు నిర్వహిస్తున్న కుటుంబ వివరాలు శరవేగంగా పూర్తవుతున్నాయని వారు అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు అమలుపర్చేందుకు అర్బన్, రూరల్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నట్లు వారు తెలిపారు. అత్యంత పారదర్శకంగా ప్రతి ఇంటిని సర్వే చేసి కుటుంబ వివరాలను తెలుసుకుంటున్నామని వారు చెప్పారు. వివరాల కోసం ప్రతి ఇంటిని తట్టినప్పుడు పూర్తి వివరాలను పూర్తిస్థాయిలో ఉన్న విషయాన్ని నమోదు చేసుకోవాలన్నారు. పెద్ద కుటుంబానికి అందులో వేరువేరుగా వివరాలు తెలుసుకొని డిజిటల్ కార్డును మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే అక్టోబర్ 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు నిర్వహిస్తామని వారు చెప్పారు. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లాలో 80శాతం పైగా పూర్తయినట్లు మిగతాది త్వరగా పూర్తి చేసి సర్వే రిపోర్ట్‌ను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆర్డీఓ బన్సీలాల్, మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య, తహసీల్దారు శ్రావణ్ కుమార్ తదితరులు, పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎన్నికలకు ముందు ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను తూచా తప్పకుండా నెరవేర్చాల్సిందేనని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాం అన్నారు. వారం రోజులుగా సమ్మెలో ఉన్న ఆశాలు ఆర్డీ వోకు వినతి పత్రం ఇచ్చినా ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన బతుకమ్మ కార్యక్రమం చేపట్టారు. ముందుగా గంగమ్మ దేవాలయం నుంచి కోమటి చెరువు కట్ట వరకు ర్యాలీగా వచ్చి ఆశాలు బతుకమ్మ ఆడారు. ముఖ్యమంత్రి తమకు ఫిక్స్ వేతనం ఇవ్వాలంటూ బతుకమ్మ పాటల రూపంలో పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో మంజుల రాజనర్సు, పాల సాయిరాం పాల్గొని ఆశ వర్కర్లకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేలు ఫిక్స్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ఆశా వర్కర్లపై ప్రభుత్వం చేస్తున్న పని ఒత్తిడిని పూర్తిగా తగ్గించాలని, ఆన్లైన్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రతి ఆశా వర్కర్ నెలకు రెండు డెలివరీ కేసులు తేవాలని ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రతి ఆశా వర్కర్‌కు ఆరోగ్య భీమా అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించి, రావాల్సిన లబ్దిని చేకూర్చకుంటే పీఆర్ టీ యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు మంచే నర్సింలు, పిండి అరవింద్, శోభన్, బండారి నర్సింలు, బాలు పాల్గొన్నారు

జననీ సీడ్స్ ఆకాష్ బీజీ పత్తి విత్తనాలతో అధిక దిగుబడులు



నవతెలంగాణ-రాయపోల్

జననీ సీడ్స్ వారి ఆకాష్ బీజీ ప్రత్తి విత్తనాలతో అధిక దిగుబడులు పొందవచ్చని, రైతులు మేలైన విత్తనాలను ఎంచుకొని అధిక దిగుబడులు పొందాలని జననీ సీడ్స్ జోనల్ మేనేజర్ పూల శివ కోటేశ్వర రావు అన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామంలో శనివారం రైతు బెస్త వెంకటేష్ జననీ సీడ్స్ వారి ఆకాష్ బీజీ 2 పత్తి విత్తనాన్ని రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ పత్తి క్షేత్ర ప్రదర్శనకు వివిధ గ్రామాల రైతులు సుమారు 500 మంది తరలివచ్చి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనని ఆకాష్ బీజీ 2 ఎంతటి వర్షాభావ పరిస్థితులను తట్టుకొని చాలా బాగుందని రైతుల హర్షం వ్యక్తం చేశారు. ఆకాష్ పత్తి పంట ఏపుగా పెరగడంతో అధికంగా పక్కకొమ్మలు వచ్చి కాపు దగ్గర దగ్గరగా కాయల లావుగా ఉన్నాయని తెలిపారు. జనని ఆకాష్ బీజీ 2 ప్రత్తి విత్తనంపై అవగాహన కల్పించారు. బెట్ట పరిస్థితిలోనూ పచ్చదోమ, తెల్లదోమ నుంచి తట్టుకుంటుందని రైతులకు వివరించారు. గింజ శాతం ఎక్కువ ఉండి ప్రత్తి ఎక్కువ బరువు వస్తుందని, ప్రత్తి తీయడానికి బాగా సులువు ఉంటుందన్నారు. అలాగే సాగుచేసిన రైతు వెంకటేష్ మాట్లాడుతూ .. క్రితం ఏడాది ఐదు ఎకరాల పొలంలో ఆకాష్ బిజి 2 పత్తి విత్తనం సాగు చేయగా ఎకరాకు 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని, ఈ ఏడాది 7:20 ఎకరాలలో పత్తి సాగు చేయగా చేను ఏపుగా పెరిగి అధిక కొమ్మలు కలిగి ప్రస్తుతము 80 నుంచి 90 వరకు కాయలు ఉన్నట్లు 20 క్వింటాళ్లకు పైగా దిగుబడి వస్తుందని గట్టిగా నమ్ముతున్నానని, ఇంత మంచి విత్తనాలు ఇచ్చిన జననీ సీడ్స్ యాజమాన్యంతో పాటు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ వాసా శంకర్ రావు, శివశంకరి ఫర్టిలైజర్స్ డీలర్ జీవన్ రెడ్డి, కంపెనీ ఏరియా మేనేజర్ నీరుడి కనకయ్య, కంపెనీ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా అడుగులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా నియామకాలు చేపడతామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు వర్గీకరణకు వ్యతిరేకంగా అడుగులు వేయడం ఏమిటని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు బయ్యారం ఇస్తారి, దెబ్బేట శ్రీనివాస్ లు ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు ఏమైనా అడ్డంకులు ఉంటే ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట తప్పాడన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై ప్రత్యేక కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా తీవ్ర అన్యాయం చేస్తుందని వారు మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి డీఎస్సీ టీచర్ పోస్టుల భర్తీని చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 9న ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుంచి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ ర్యాలీలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాదిగలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిండు శాసనసభలో ఇచ్చిన ప్రకటనకు కట్టుబడి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, లేనిపక్షంలో ప్రభుత్వానికి మాదిగల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, కనకయ్య, నాగరాజు, పాల్గొన్నారు.

జీవవైవిధ్యం లక్ష్యంగా వన్యప్రాణుల సంరక్షణ ర్యాలీ

- ఈనెల 8వ తేదీ వరకు అవగాహన, చైతన్య కార్యక్రమాలు
- గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్



నవతెలంగాణ-గజ్వేల్

పట్టణంలో శనివారం ప్రభుత్వ కళాశాల విద్యార్థులతో కలిసి గజ్వేల్ రేంజ్ అటవీ అధికారి వినాయక్ ఆధ్వర్యంలో 70వ జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా మాట్లాడాతూ.. అంతరించి పోతున్న వన్యప్రాణుల సంరక్షణ లక్ష్యంగా జాతీయ వన్యప్రాణుల సంరక్షణ వారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా జంతుజాలం, వృక్ష జాలం సంరక్షణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని స్పష్టం చేశారు. దీర్ఘకాలిక లక్ష్యంతో ప్రాథమిక దశ నుంచే విద్యార్థులను చైతన్యం చేయడం వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జీవవైవిధ్యంలో భాగమైన మన దేశంలో జంతువులు, వన్యప్రాణులు, వృక్షాలకు ముప్పు వాటిల్లుతున్న దృష్ట్యా ప్రభుత్వం వాటి సంరక్షణకు కఠిన చర్యలు చేపడుతుందని చెప్పారు. పర్యావరణ వ్యవస్థ ప్రమాదంలో పడకుండా భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటినుంచే వాటి సంరక్షణకు ముందడుగు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రత్యేక బోర్డులు సైతం ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 200 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీలో అడవులను కాపాడాలని, వన్యప్రాణులు, జంతువులను సంరక్షించాలని, వాటిని వేటాడడం చట్టరీత్యా నేరమని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ సెక్షన్ అటవీ అధికారి పవన్ కుమార్, అటవీ అధికారులు బాలేషం, అర్జున్, సిబ్బంది కిషోర్, ప్రవీణ్, రాజు, స్వామి పాల్గొన్నారు.

జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు వికాస్ గౌడ్ ఎంపిక



నవతెలంగాణ-మద్దూరు

జాతీయస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు వికాస్ గౌడ్ ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కందుకూరి ఉపేందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి దామెర మల్లేషం లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల హనుమకొండ జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వికాస్ గౌడ్, జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. హైదరాబాదులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల మూడు నుంచి ఏడు వరకు పోటీలు జరుగుతాయని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తరఫున పాల్గొంటారని వారు తెలిపారు. వికాస్ గౌడ్ గతంలో కూడా ఉత్తరప్రదేశ్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు వారు తెలిపారు. జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన వికాస్ గౌడ్ ,ను హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు ఇంతియాజ్, మోడల్ స్కూల్ పిడి దామెర ప్రేమ్ కుమార్, లు అభినందించారు.

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు శివగంగ కృష్ణ



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన జెల్ల శివగంగ కృష్ణ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భోధన సిబ్బంది శనివారం తమ రెండవ సంవత్సర విద్యార్థి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. కళాశాల ప్రధానాచార్యులు దేవస్వామి విద్యార్థి శివగంగ కృష్ణను శాలువ కప్పి సన్మానించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రవీణ్ రెడ్డి, అధ్యాపకులు సదానందం, సుమన్ రాజా కళ్యాణ్, రాజా రమణారావు, వెంకట నాగేశ్వర్, చంద్రశేఖర్, శివకుమార్, సలారుద్దీన్, సరిత, రమేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలి

- దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య.

నవతెలంగాణ-రాయపోల్



రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులను మాత్రమే ఫర్టిలైజర్ దుకాణ యజమానులు విక్రయించాలని దుబ్బాక ఏడీఏ కాంపాటి మల్లయ్య అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఫర్టిలైజర్ దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఫర్టిలైజర్ దుకాణాలలో రైతులు విత్తనాలు కానీ ఎరువులు కానీ కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అధిక ధరలకు విక్రయాలు జరిపితే ఉపేక్షించేది లేదన్నారు. విత్తనాలు, పురుగుల మందులు, ఎరువుల స్టాక్ రిజిస్టర్ విధిగా నిర్వహించాలన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు రైతులకు విక్రయించినట్లయితే అటువంటి ఫర్టిలైజర్ డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఫెర్టిలైజర్ దుకాణాలు నిరంతరం రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంతోష్ కుమార్, బాలాజీ రైతు సేవా కేంద్రం డీలర్ సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

ట్రెండింగ్ పద్యాలు పుస్తక పరిచయ సభ

నవతెలంగాణ-సిద్దిపేట



యువ అవధాని, పద్యసారస్వత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అవుసుల భానుప్రకాష్ రచించిన ట్రెండింగ్ పద్యాలు పుస్తక పరిచయ సభ సోమవారం ఉదయం 10 గంటలకు వ్యాస మహర్షి యోగా సెంటర్లో కలదని బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, బస్వ రాజ్ కుమార్‌లు తెలిపారు. వారు శనివారం మాట్లాడుతూ.. పద్య సాహిత్యంలో విశేష కృషి చేస్తున్న అవుసుల భానుప్రకాష్ మరో పద్య పుస్తకం ట్రెండింగ్ పద్యాలు కార్యక్రమానికి అతిథులుగా ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, కొమురవెల్లి అంజయ్య, రఘు రంజన్ రావు, సంగీతం నరసింహారావు, సరస్వతి రామశర్మ, వరుకోలు లక్ష్మయ్య, తోట సతీష్, గోగులపాటి కృష్ణమోహన్ తదితరులు హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు సిద్ధిపేట సాహితీప్రియులు హాజరు కావాలని కోరారు.

సీఎంను కలిసిన చక్రధర్ గౌడ్

నవతెలంగాణ- సిద్దిపేట



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు చక్రధర్ గౌడ్ తెలిపారు. అయన శనివారం మాట్లాడుతూ.. హైదరాబాదులో సీఎంను మర్యాద పూర్వకంగా కలవగా, చాలా ఆప్యాయంగా పలకరించారని తెలిపారు. సీఎం దృష్టికి కొన్ని సమస్యలను తీసుకపోగా ఓపికగా సమస్య విన్నారని తెలిపారు. సీఎంను కలవడం చాలా సంతోషంగా ఉందన్నారు.

ప్రజా ఆదరణ పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ గజ్వేల్ మండల నాయకులు శివారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజా ఆదరణ పొందుతుందని కాంగ్రెస్ గజ్వేల్ మండల నాయకులు శివారెడ్డి అన్నారు. స్థానిక విలేకరులతో శనివారం మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించడంతో ప్రజలు విసిగిపోయి ఇంటికి పంపినట్లు అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రజలను పట్టించుకోలేదని తెలిపారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కడిగా అమలు చేస్తున్నారన్నారు. రానున్న నాలుగున్నర ఏండ్లల్లో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేపడతామని చెప్పారు. ప్రతిపక్షాలు విమర్శలకు తప్ప సలహాలు ఇవ్వడం లేదని ఆయన చెప్పారు. ప్రధానంగా కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ-కోహెడ



ఈ నెల 7,8 తేదిల్లో హనుమకొండలోని జవహార్‌లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోహెడ విద్యార్థినులు ఎంపికైనట్లు శనివారం పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మహమ్మద్ మహమూద్ తెలిపారు. ట్రయాథ్లిన్‌లో సీహెచ్. శ్రీవిక, లాంగ్ జంప్‌లో ఫైజున్నీసా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడ రాణించాలని సూచించారు. రాష్ట్రస్థాయికి ఎన్నికైన విద్యార్థులను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ డి.పుష్పలత, పాఠశాల చైర్మెన్ ముంజ మంజుల, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

శ్రమ మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుంది

నవతెలంగాణ- రాయపోల్



ప్రతిభ ఎవరి సొత్తు కాదని లక్ష్యాన్ని నిర్ణయించు కుని కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారు శ్రమ మీ ఐదు మైతే విజయం మీ బానిస వుతుందని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు రమణమూర్తి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగత ఉత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. వేడుకల్లో రమణమూర్తి, దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యా యులు మధు శ్రీవాత్సవ మాట్లాడుతూ.. ఈ వేడుకలలో విద్యార్థులు బతుకమ్మ సంబరాలు, సాంస్కృతి సంబరాలు అలరించాయన్నారు. విద్యార్థులు మంచి క్రమశిక్షణ, సక్రమ నడవడికతో విద్యను ఆయుధంగా మలుచుకొని జీవితంలో ముందుకు పయనించాలన్నారు. విద్యార్థి దశ నుంచే జీవిత లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళికతో విద్యను అభ్యసించాల న్నారు.పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు ద్వారనే గుర్తింపు, విలువ వస్తుంద న్నారు. ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభా కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు బహు మతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రాజు, సంపత్ కుమార్, పాల్గొన్నారు

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హుస్నాబాద్ సీఐ కోంద్ర శ్రీనివాస్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని ఆర్‌బి గార్డెన్ లో శనివారం ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత విద్యా సంవత్సరం లో కళాశాలలో అత్యధిక మార్కులు సాదించిన మొదటి ,ద్వితియ సంవత్సరాల విద్యార్థులకు రెండు వేల నగదుతో పాటు కళాశాల జ్ఞాపికలు అందజేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ ,విద్యార్థి దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని లక్ష్య సాధన దిశలో ప్రయత్నాలు చేయాలన్నారు. బెట్టింగ్‌లు గంజాయి, మద్యపానం ఆరోగ్యానికి హానికరమని వాటికి బానిస కావద్దన్నారు. ప్రతీ విద్యార్థి వారికి ఉన్న హక్కులు, చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని సీఐ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లితండ్రుల తర్వాత అధ్యాపకులకే ఉంటుందని గుర్తు చేశారు. ఎవరూ కూడా చట్ట విరుద్దమైన కార్యకలాపాలకు పాల్పడవద్దని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వేముల గణేష్, అధ్యాపక బృందం వేముల సమత, రాజేంద్ర ప్రసాద్, సుజాత, మనూష,జ్యోతి, మమత, ప్రవీణ్, అనిత తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

నవతెలంగాణ-కొండపాక



కుకునూరు పల్లి మండల పరిధిలోని మాతపల్లి గ్రామానికి చెందిన మహిళ అదృశ్యం అయినట్లు కుకునూరు పల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చెరుపల్లి రాజలింగం కుమార్తె రాజేశ్వరి గత నెల 22వ తేదీన ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిందని , కుటుంబ సభ్యులు చుట్టుపక్కల, బంధువుల ఇళ్లలో ఎక్కడ కనిపించకపోవడంతో శనివారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కుకునూరు పల్లి ఎస్సై తెలిపారు

మర్రి ఉడల్లో జగన్మాత

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలో మంగమ్మ తోట ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం పట్టణ ప్రజలను ఆకట్టుకుంటుంది. దేవి నవ రాత్రుల సందర్భంగా ప్రకృతి సహజసిద్ధమైన మర్రి ఉడలతో అమ్మవారి మండపాన్ని అందంగా అలంకరించారు. దట్టమైన అడవిని తలపించేలా పచ్చని ఆకులు, పొడవైన ఉడలతో ప్రకృతి రమణీయత కొట్టొచ్చేలా నేత్రానందంగా మండపాన్ని నిర్మించారు.

అదరం..బెదరం..

- మండలంలో యథేచ్ఛగా పేకాట స్థావరాల నిర్వహణ
- టాస్క్ ఫోర్స్ అధికారులవి నామమాత్రపు దాడులేనంటూ..
- అధికారులే ప్రోత్సహిస్తున్నరంటూ ఆరోపణలు
- కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ఆగ్రహం

నవతెలంగాణ-బెజ్జంకి

మేము ఎవ్వరికి అదరం..బెదరం..మేము అన్యాయంగా ఏమి వ్యవహరించడం లేదు. మామూళ్ల ముట్టజెప్పుతున్నామంటూ పేకాట స్థావరాల నిర్వాహకులు బాహాటంగానే చెబుతున్నారు. దీంతో మండలంలో యథేచ్ఛగా పేకాట సాగుతోంది. పోలీసుల దాడులు నామమాత్రం కావడంతో పేకాటకు అడ్డుకట్ట పడడం లేదు. టాస్క్ ఫోర్స్ పోలీసులు అప్పుడప్పుడు దాడులు చేస్తూ పేకాటరాయుళ్లను పట్టుకుంటున్న గతంలో కంటే ఎక్కువగా కొనసాగుతుండడం తుది ఫలితానిస్తోందని పలువురు బాహటంగానే చెబుతున్నారు. ఏదిఏమైనా ఎంతటి అధికారులైనా ఎవరికైనా అదరాల్సినా..బెదరాల్సిన అవసరమే లేదనే దృఢనిశ్చయంతో పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నారనే వదంతులు వెల్లవెత్తుతున్నాయి.

చిక్కినా..అంత మాముళ్లే..

పోలీసుల దాడుల నుంచి తప్పించుకునేందుకు పేకాడేవారు ఎప్పటికప్పుడు కొత్త దారులను అన్వేషిస్తున్నారు. తరచూ స్థావరాలను మార్చడం చేస్తున్నారు. పోలీసులకు చిక్కినా ఎక్కువ డబ్బులు దొరకకుండా చూసుకుంటున్నారు. పేకాడుతూ దొరికితే పోలీసులు జూదరులను అదుపులోకి తీసుకుని, లభ్యమైన నగదు, వాహనాలు, మొబైల్ ఫోన్లను సీజ్ చేస్తున్నారు.పెద్ద తలకాయలు ఆడుతున్నా తక్కువ మొత్తంలో నగదు పట్టుబడుతుండడంతో పోలీసులు ఆశ్చర్యపోతున్నారు. దీంతో టాస్క్ ఫోర్స్ అధికారులు నామమాత్రపు దాడులేనంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో వ్యవహరిస్తూ పేకాటను అధికారులే ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు దండిగా వినిపిస్తున్నాయి. ఇటీవల మండలంలోని తోటపల్లి శివారు ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేసిన సంఘటనల్లో లభ్యమైంది నామమాత్రపు నగదు.పేకాట ఆడేవాళ్లు బడాబాబులైన అంత తక్కువ మొత్తంలో నగదు పట్టుబడడం పలు అనుమానాలకు తావిచ్చినా ఇదంతా మాముళ్లేనని.. పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. పేకాట స్థావరాల నిర్వహణతో కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని..ఇప్పటికైనా సంబంధిత అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవశ్యకత ఉందని మహిళలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కేసులు కేసులే... ఆట ఆటే..

మండలంలో పేకాట, అక్రమ రేషన్ బియ్యం, ఇసుక, మట్టి తరలింపు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తున్నారు. అసాంఘీక కార్యకలాపలకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేశారు. పదేపదే తప్పులు చేస్తున్న ఉపేక్షిస్తూ పీడీ యాక్ట్ అమలు చేయడానికి అధికారులు వెనుకడుగు వేస్తున్నారు. పోలీసులు ఒక వైపు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ కేసులు కేసులే..ఆట ఆటేననే తీరుతో పేకాట యథేచ్ఛగా సాగుతుండడం విశేషం.

రౌడీ షీటర్ సస్పెక్ట్‌లు సత్ప్రవర్తనతో మెలగాలి

-సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని నేరాలకు పాల్పడేతే రౌడీషీటర్ల పై పీడీ యాక్ట్ నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు సస్పెక్ట్ లకు సత్ప్రవర్తన పై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్ప్రవర్తనతో మెలిగే రౌడీ షీటర్లకు సస్పెక్ట్లకు పోలీసుల సహకారం ఉంటుందని అన్నారు. భూ వివాదాల్లో తల దూర్చిన, అల్లర్లకు పాల్పడిన మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడేది లేదని, గొడవలు అల్లర్లు అవంఛనీయ సంఘటనలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఎవరి పని వ్యాపారాలు వారు చేసుకుంటూ ప్రశాంతంగా జీవించాలని, ముందు ముందు వీరుపై కూడా పోలీసులుగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఎస్సైలు అపూర్వ రెడ్డి, బాలకృష్ణ, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

ప్రజలకు లబ్ధి చేకూర్చే ఫ్యామిలీ డిజిటల్ కార్డు

- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరి చందన దాసరి

నవతెలంగాణ-సిద్దిపేట



ప్రజలకు ఎన్నో విధాలుగా లబ్ధి చేకూర్చే ఫ్యామిలీ డిజిటల్ కార్డు తయారీకి అధికారులు తయారు చేస్తున్న జాబితా ఎలాంటి తప్పులకు తావు లేకుండా, ఏ ఒక్క వ్యక్తి కూడా మరిచిపోకుండా, కుటుంబ వివరాలను జాగ్రత్తగా నమోదు చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరి చందన దాసరి అధికారులకు సూచించారు. సిద్దిపేట మున్సిపాలిటీలోని 34వ వార్డు పారుపల్లి వీధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల కొరకు అధికారులు నిర్వహిస్తున్న కుటుంబ వివరాల నమోదు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరితో కలిసి ఆమె క్షేత్రస్థాయిలో శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ.. సర్వేలో కుదిరితేనే కుటుంబ సభ్యుల పాస్ పోటోను తీసుకోవాలని సూచించారు. కొన్ని కుటుంబాలకు ఒకటి కంటే ఎక్కవ ఇండ్లు ఉన్న యెడల వారినే అందులో ఒకటి ప్రస్తుత, ఇంకోటి మార్చిన అడ్రస్ అని రాసుకోవాలని సూచించారు. కాని వారు ఎంపిక చెసుకున్నదాని ప్రకారమే కార్డు మంజూరు ఉంటుందని తెలిపారు. సర్వే అత్యంత పారదర్శకతతో వేగంగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మినర్వా హెటల్ లో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే గుర్చి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఆర్డిఓ సదానందం, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

- సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల



ఎలాంటి అడ్డు అదుపు లేకుండా విపరీతంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను ప్రభుత్వం వెంటనే నియంత్రించాలని సీపీఐ(ఎం)చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం గ్రామ సీపీఐ(ఎం)మహాసభ పాల వెంకటేశం అధ్యక్షతన జరిగింది. మహాసభలో వెంకట మావో పాల్గొని మాట్లాడుతూ..నేడు పేద, మధ్యతరగతి ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుత్తున్నప్పటికి బతకమ్మ దసరా, దీపావళి పండుగల సందర్భంగా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, పెరిగిన ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ఏమాత్రం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ధరలను పెంచడం అంటే ప్రజలను దోచుకోవడమేనని, ఈ దోపిడీ విధానంపై నిరంతరం పోరాడేది సీపీఐ(ఎం) ఒక్కటేనని, పార్టీ నిర్వహించే పోరాటాల్లో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోతిరెడ్డిపల్లి గ్రామంలో అనేక ఏళ్లుగా పరిష్కారం కాకుండా సమస్యలు పెండింగులో ఉన్నాయని, చెరువులు నింపేందుకు కాలువల నిర్మాణం, పోతిరెడ్డిపల్లి నుంచి పెద్దరాజుపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం గ్రామ ప్రజలను ఏకం చేసి రాబోయే రోజుల్లో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం సీపీఐ(ఎం) పోతిరెడ్డిపల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా గర్నపల్లి చంద్రం, సోషల్ మీడియా బాధ్యునిగా పాల వెంకటేశం ను ఎన్నుకున్నారు. ఈ మహాసభలో పార్టీ మండల కమిటీ సభ్యులు గొర్రె శ్రీనివాస్, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు బోయిని మల్లేశం, కత్తుల నరసింహారెడ్డి, చాప రమేష్, గుడిసె నరసింహులు, రాజు, కృష్ణమూర్తి, భూమయ్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మూఢనమ్మకాలతో ప్రాణాలు తీయడం అమానుషం

- జెవీవీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు

నవతెలంగాణ - సిద్దిపేట



మూఢనమ్మకాలతో ప్రాణాలు తీయడం అమానుషం జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు మొలుగు బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సిద్ధిపేట లోని స్థానిక జనవిజ్ఞాన వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ.. మెదక్ జిల్లా రామాయంపేట మండలం కాట్రియాల గ్రామంలో మంత్రాలనెపంతో ఒకవృద్ధురాలిని తీవ్రంగా కొట్టి, పెట్రోల్ పోసి తగలబెట్టాడన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. వెలుగుతున్న భారతంలో మూఢనమ్మకాలు రగులుతున్నా యని అన్నారు. శాస్త్రీయ ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా మన విద్యా వ్యవస్థలో ఎంతో మార్పు రావాలి అన్నారు. గత ప్రభుత్వాల నుంచి ఇప్పటివరకు మూఢనమ్మ కాల నిర్మూలనా చట్టాన్ని తీసుకొని రావాలని జానవిజ్ఞాన వేదిక పలుమార్లు విజ్ఞప్తి చేసిన, చట్టాన్ని తీసుకొని రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో మూఢనమ్మకాల వ్యాప్తిని అరికట్టాలని అన్నారు. జిల్లా కోశాధికారి అజీజ్ మాట్లాడుతూ.. బాగా చదువుకున్న మేధావులు సైతం మూఢనమ్మకాల వెంట పరుగెట్టడం షోచనీయం అని, ఆశాస్త్రియ భావజాలాన్ని వీడి అందరు శాస్త్రీయ ఫలాలను పొంది, దేశ పురోగతికి తోడ్పాడాలని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్న నాటి నుంచి ఎందుకు, ఏమిటీ, ఎలా? అని ప్రశ్నిస్తూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. సభ్యులు పి. కిషన్, శేఖర్, నర్సింలు, గిరి పాల్గొన్నారు.

అమరవీరుల స్థూపాన్ని, బురుజు సందర్శన

- కేరళ సీపీఐ(ఎం) ఎన్జీవో యూనియన్ జితేష్ బృందం

నవతెలంగాణ-మద్దూరు



దూల్మిట్ట మండలం బైరాన్ పల్లి గ్రామంలోని అమరవీరుల స్థూపాన్ని, బురుజును కేరళ సీపీఐ(ఎం) ఎన్జీవో యూనియన్ జితేష్ బృందం శనివారం సందర్శించారు. చారిత్రిక నేపథ్యం కలిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాల చరిత్రను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటం పురిటి గడ్డను చూసి హృదయం పులకించి పోయిందని తెలిపారు. సాయిధ పోరాటం ప్రపంచ చరిత్ర పుటల్లో లిఖించ బడుతుందని తెలిపారు. సీపీఐ(ఎం) పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల వైపు దేశం ఎదురు చూస్తుం దన్నారు. ఎర్రజెండా రాజ్యం వస్తేనే దేశంలో ప్రజలు బ్రతుకులు మారుతాయి అని అని తెలిపారు. ఎర్రజెండా రాజ్య స్థాపన కోసం వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు నిర్వహించాలన్నారు. రజాకారులను భూస్వాములను తరిమికొట్టి ఈ గడ్డమీద రక్తతర్పణ చేసింది కమ్యూనిస్టు యోధులేనని గుర్తు చేశారు. నిజం నిప్పులాంటి దని చరిత్రను వక్రీకరించే మతోన్మాదులకు ప్రజా క్షేత్రంలో ఎప్పటికైనా గుణపాఠం తప్పదన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని విస్మరించి మనువాద సిద్ధాంతాన్ని ఆచరిస్తుందని విమర్శిం చారు.వీర తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములు భూస్వాముల నుంచి పేదలకు పంచబడ్డాయని 3వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ప్రజలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్, ఎస్ డబ్ల్యు యు ఎఫ్ జిల్లా నాయకులు జె నాగేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు. జక్కంపూడి కృష్ణ తదితరులు ఉన్నారు

దుర్గామాతను దర్శించుకున్న సీఐ

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల పట్టణ కేంద్రంలోని చావడి వద్ద దేవి స్నేహ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం చేర్యాల సీఐ ఎల్. శ్రీను దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బుక్క వీర సంతోష్, ప్రతినిధులు జైన చందు, పడకంటి విక్కీ, వినయ్, నాని, గంప రమేష్, పిన్న హరి, గుడాల శ్రావణ్ సీఐ ఎల్.శ్రీనుకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వ్యాపారవేత్త గంప రాజు ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి



రైతులకు రెండు లక్షల రుణ మాఫీ ప్రక్రియ వెంటనే రాష్ట్ర ప్రభు త్వం పూర్తి చేయాలని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రాం సాగర్‌లో సీపీఐ(ఎం) శాఖ మహాసభ ను నీల బిక్షపతి, తాడూరు మల్లేశం ల అధ్యక్షతన నిర్వహిం చారు. అంతకుముందే కార్యకర్తలతో కలిసి పార్టీ జెండాను మల్లారెడ్డి ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో మా ట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడు స్తున్నప్పటికీ ఇప్పటివరకు 40 శాతం మాత్రమే రైతుల రుణాలు మాఫీ చేశారని, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ వెంటనే అమలు చేయాలని లేకపోతే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులను సమీకరించి పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పేద ప్రజల ప్రయోజనాలు విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో మతోన్మాద శక్తులైన బీజేపీ అనుబంధ సంఘాలు అధికారం లో ఉండడంవల్ల మైనార్టీ మతాలపై దాడులు పెరుగుతు న్నాయన్నారు. పెట్టుబడు దారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శించారు. అనంతరం నీల బిక్షపతి, తాడూరు నరేష్, తాడూరి కవితలను, శాఖ కార్యదర్శులుగా ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ తాడురి రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, చేర్ల శ్రీనివాస్, శోభ, తాడూరు మహేందర్, పరమేశ్వర్, కవిత, కల్లవ్వ, భారత్ కుమార్ దువ్వల వెంకటయ్య దాసరి మహేష్, చింతల శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- సీనియర్ అసిస్టెంట్ నాగరాజు గౌడ్

నవతెలంగాణ-రాయపోల్



డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రులైన యువకులు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలని రాయపోల్ సీనియర్ అసిస్టెంట్ నాగరాజు గౌడ్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయపోల్ మండల పరిధిలోని అర్హులైన డిగ్రీ పూర్తి చేసి పట్టభద్రులైన, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. అర్హులు ఫారం-18 డిగ్రీ పూర్తి చేసినవారు దరఖాస్తు ఫారం నింపాలని, ఫారం -19 ప్రభుత్వ ఉపాధ్యాయులు ఫారం నింపవలెను అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే మీసేవ ద్వారా, మొబైల్ యాప్ ద్వారా కూడా ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవడానికి డిగ్రీ లాంగ్ మెమో లేదా ప్రొవిజినల్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డ్ జిరాక్స్ ల పైన గెజిటెడ్ సంతకం తప్పనిసరిగా ఉండాలని పాస్ ఫోటో జత చేసి ఫారం నింపి సంబంధిత తాహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చేసుకోవడానికి చివరి గడువు తేదీ 6 నవంబర్ 2024 ఉందన్నారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదుకు ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఏదైనా డిగ్రీ పూర్తి చేసి మూడేండ్లు అయి ఉండాలన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజు, విజయ్, ఆపరేటర్ అంబదాసు తదితరులు పాల్గొన్నారు

పనితీరు బాలేదు...పద్ధతి మార్చుకోకపోతే చర్యలు

- అడిషనల్ డీఆర్డీఏ పీడీ

నవతెలంగాణ -దుబ్బాక



పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరు బాగాలేదని.. విధులు, రికార్డుల నిర్వహణలో అలసత్వం వహిస్తున్నారని, పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని డీఆర్డీఏ అడిషనల్ పీడీ బాలకిషన్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో శనివారం నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంఎన్ఆర్ఈజీఎస్) పనులపై 15వ విడత సామాజిక తనిఖీ జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో 2023 -24 కు సంబంధించిన ఉపాధి హామీ చట్టం ద్వారా చేపట్టిన పలు అభివృద్ధి పనులు, వాటి అంచనా, నిధుల వినియోగం వంటి 36 అంశాలతో కూడిన రికార్డులను అధికారులు తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సరిగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. పలువురు పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.75 వేల జరిమానా విధించి రూ.48 వేల రికవరీకి ఆదేశించారు. కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు రికార్డుల పనితీరు మెరుగు పరచుకోవాలని సూచించారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబుడ్స్మెన్ ఆరిఫ్, ఎంపీడీవో వెలేటి భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డి, ఏపీవో శ్యామ్, పీఆర్ ఏఈ రిజ్వాన్, పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మత్స్య కార్మికుల నోట్లో మట్టి కొట్టిన రేవంత్

- బీఆర్ఎస్‌పార్టీ గజ్వేల్ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



మత్స్య కార్మికుల నోట్లో సీఎం రేవంత్ రెడ్డి మట్టి కొట్టినట్లు బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ఒంటేరు ప్రతాపరెడ్డి ఆరోపించారు. విలేకరుల సమావేశంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజులు, గంగపుత్రుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆడుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఉచితంగా చేప పిల్లలను వదలకుండా ఉపాధి కల్పించకుండా ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారని మండిపడ్డారు. మత్స్య కార్మికులను పట్టించుకోకుండా అసమర్థ పాలన రేవంత్ రెడ్డి సాగిస్తున్నారని ఆరోపించారు. చేప పిల్లల కోసం గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.100 కోట్లు ఖర్చు పెట్టిందని ఆయన గుర్తు చేశారు. ప్రతి చెరువులో చెక్కు డ్యామ్‌లో ఉచిత చేప పిల్లలను వదలడం జరిగిందన్నా రు. ఆరు సంవత్సరాలుగా కేసీఆర్ పాలనలో రూ.600 కోట్ల ఉచిత చేప పిల్లలను రాష్ట్రవ్యాప్తంగా పంపించేశామన్నారు. ముఖ్యమంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఘనంగా గడ్డం వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకట స్వామి(కాకా) 95వ జయంతి సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట స్వామి చేసిన సేవలను చైర్ పర్సన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆడెపు నరేందర్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



నాల్గో రోజు బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-నంగునూరు

ప్రజలు ఎంతో వైభవంగా నిర్వహించుకొనే బతుకమ్మ సంబరాల్లో నాల్గో రోజైన శనివారం నంగునూరు మండలం వివిధ గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ సంబరాల్లో నాలుగో రోజైన ఆశ్వ యుజ శుద్ధ తదియనాడు నానబోసిన బియ్యాన్ని ప్రధానంగా నివేదిస్తారు. దీన్నే నాన బియ్యం బతుకమ్మ అని పిలుస్తారు. సాయంత్రం ఆటపాటలతో మహిళలు సంబరాలు చేసుకున్నారు.

వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-సిద్ది పేట

పట్టణంలోని భారత్ నగర్‌లో ఓం శ్రీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు (34వ వార్షికోత్సవం) నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు నాయకం లక్ష్మణ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు మధ్యాహ్నం అన్నదానం ఉంటుందని తెలిపారు. మహిళలతో కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. హెూమం కూడా కాలుస్తామన్నారు. దుర్గాదేవిని భక్తులు దర్శించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, అశోక్ కుమార్, వరప్రసాద్, నాగేందర్, శ్రీనివాస్, వెంకటాచారి, కర్ణాకర్, గట్టయ్య, బైరయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

మహిళలతో బతుకమ్మ సంబరాలలో పాల్గొన్న మంత్రి పొన్నం సతీమణి మంజుల



నవతెలంగాణ-కోహెడ

తెలంగాణ ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మంత్రి పొన్నం సతీమణి పొన్నం మంజుల అన్నారు. మండల కేంద్రంలోని అంగడి బజార్ వద్ద శనివారం బతుకమ్మ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహిళలతో కలిసి ఆడిపాడి సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తీరొక్క పూలతో అందంగా పేర్చి బతుకమ్మ సంబరాలు చేయడం సంతోషకరమన్నారు. కోహెడలో బతుకమ్మ వేడుకలలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు మంజులరెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, ఐకెపీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంద ధర్మయ్య, ఏఎన్ఎం, అంగన్‌వాడీ, ఐకెపీ మహిళలు, సుమారు 100 మందికి పైగా మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

భక్తిశ్రద్ధలతో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని చేర్యాల సిఐ ఎల్ శ్రీను కోరారు. మండలంలోని మర్మముల గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్‌తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గాదేవి నవరాత్రులు ముగిసే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు నిర్వాహకులకు సూచించినట్లు ఆయన తెలిపారు. శాంతియుత వాతావరణంలో దుర్గామాత ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు. అనంతరం సిఐ, ఎస్ఐ లను నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.

మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దుర్గామాత దర్శనం



నవతెలంగాణ- రాయపోల్

మూడవరోజు అన్నపూర్ణ దేవిగా దుర్గామాత భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అన్నపూర్ణాదేవికి వేద పండితులు వెంకటేశ్వర శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ దేవిని సుందరంగా అలంకరించారు. రాయపోల్ మాజీ ఉప సర్పంచ్ అహ్మదిపూర్ రమ్య-రాజు గౌడ్ దంపతులు అన్నపూర్ణాదేవి పూజలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా యువకులు దుర్గాదేవి దీక్షను తీసుకున్నారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు.

ఫార్మసీ కాలేజీలో తీరొక్క పూల బతుకమ్మ పండగ

- విద్యార్థుల ఆట పాటలతో సంబరంగా బతుకమ్మ ఉత్సవాలు.
- సురభి దయాకర్ రావు ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీరొక్క పూల బతుకమ్మ ఉత్సవాలు చరిత్రలో నిలిచిపోతాయని సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాచర్ల వెంకటరమణ అన్నారు. గజ్వేల్ మండలం రిమ్మనగూడ సురభి దయాకర్ రావు ఫార్మసీ కళాశాలలో కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థినిలు బతుకమ్మ సంబరాలు శనివారం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో లయ బద్ధంగా భక్తిశ్రద్ధలతో ఆడి పాడారన్నారు. విద్యార్థినిల నృత్యాలతో కళాశాల ప్రాంగణం పండగ వాతావరణాన్ని తలపించిందన్నారు. కలశాల సెక్రటరీ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. మన పండుగల విశిష్టతను తెలిపేందుకు విద్యార్థుల్లో నూతనత్తేజాన్ని నింపేందుకు విద్యాసంస్థల్లో బతుకమ్మ ఉత్సవాల నిర్వహించడం జరుగుతుందన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాల మూలాలు మరిచిపోకుండా పండగల ప్రాముఖ్యతను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ ఏ గణేశ్, డాక్టర్ స్వాతి, నరేష్ రెడ్డి, సౌమ్య సౌందర్య, పూజిత, భారతి, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత ఆశీర్వాదంతో అందరూ బాగుండాలి

- ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి





నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

దుర్గామాత ఆశీర్వాదంతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ లక్ష్మాపూర్‌లో దుర్గామాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గతంలో ఎన్నడూ లేనివిధంగా దేవి శరన్నవరాత్రులు ఎంతో బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారన్నారు. వినాయక చవితి, దుర్గామాత నవరాత్రులు, తెలంగాణలో అంగరంగ వైభవంగా నిర్వాహకులు నిర్వహించడం సంతోషకరమన్నారు. దేవీ నవరాత్రుల్లో భాగంగా గణపతి హెూమం, ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో దుర్గామాత పూజలు మిన్నంటాయన్నాయన్నారు. గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్, గజ్వేల్, క్యాసారం, సంగాపూర్, ముట్రాజ్ పల్లి, సంగుపల్లి, ఆర్అండ్ఆర్ కాలనీల్లో దుర్గామాత మండపాలను సందర్శించామన్నారు. ప్రత్యేక పూజలతో ప్రతిరోజు అమ్మవారికి ధూప దీప నైవేద్యాలు సమర్పిస్తూ భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. కాలనీలోని లక్ష్మాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వామితో కలిసి దుర్గామాత అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు చేసి ఆశీర్వాదాలు తీసుకున్నమన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు









నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు బతుకమ్మలతో రాష్ట్ర సంస్కృతిని ప్రతిబింబిచేల అట్టహసంగా నిర్వహించుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ దేవస్వామి, అధ్యాపకులు సదానందం, సుమన్ రాజా కళ్యాణ్, రాజా రమణారావు, వెంకట నాగేశ్వర్, ప్రవీణ్ రెడ్డి, చంద్రశేఖర్, శివకుమార్, సలారుద్దీన్, సరిత, రమేష్, విజేత, యాదగిరి, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ పండుగ సంబరాలను ప్రిన్సిపాల్ ఎన్.జ్యోతి, అధ్యాపకురాళ్లు, విద్యార్థినీలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ఆడి పాడారు. అనంతరం ప్రిన్సిపాల్ జ్యోతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.మధు మాట్లాడుతూ.. బతుకమ్మ అంటే పూల పండుగ అని ఇది శతాబ్దాలుగా ప్రకృతితో స్నేహపూర్వక జీవితాన్ని గడుపుతూ ఆనందోత్సవాలతో తెలంగాణలో మహిళలు చేసుకునే పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ.వెంకటేశ్వర్లు, ఎల్.పర్శరాములు, బి.విద్యాసాగర్, కె.శ్రీధర్, జి.రవి,ఈ. కవిత, కె.స్వప్న, వి.శ్రీదేవి, ఎన్. శ్యామ్ సుందర్, బి.చంద్ర మోహన్, బి.అనూష, బి.రేవతి, జి.సంపత్, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని బతుకమ్మలను ఒకచోట పేర్చి, ఆటపాటలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె.రవీందర్‌రెడ్డి, తహసీల్దార్ సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతీక బతుకమ్మ అని, తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.రవీందర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వడ్డెపల్లి రాజమౌళి, అధ్యాపకులు కె.యాదగిరి, రజిత, నీరజ, సుజాత, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, అశోక్, సీతారామయ్య, నరేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మద్దూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ప్రకృతిని ఆరాధిస్తూ ఆడపడుచులందరూ ఒకచోట చేరి ఆడుకునే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ది పేట

సిద్దిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో ఎడ్యుకేషన్)లో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినిలు బతుకమ్మలను పేర్చి, ఆడి, పాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో పూల పండుగ బతుకమ్మ ఎంతో ఘనంగా జరుగుతుందన్నారు. ప్రకృతిని దేవతగా కొలిచి మొక్కి, ఆడి, పాడే ఒక గొప్ప పండుగ అన్నారు. మన సంస్కృతిని, సాంప్రదాయాలను విద్యార్థులకు, భవిష్య తరాలకు అందించేందుకు బతుకమ్మ సంబరాలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దేవయ్య, సుధాకర్ రెడ్డి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.